

# మనం ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

www.manamepaper.com | బుధవారం | 01 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 16


## కారడవిలో కార్ల ప్రయాణం

- దండకారణ్యం అంతటా రహదారులే
- కుగ్రామాలకు రహదారులను వేస్తున్న సర్కార్
- మెరుగైన విద్యా, వైద్యం, సాంకేతిక పరిజ్ఞానం
- దట్టమైన అడవులలో పరుగులు పెడుతున్న అభివృద్ధి

వివరాలు 13లో..

# ప్రజాపాలనను ప్రతిబింబించేలా గ్రామసభలు

- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి
- డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు
- గ్రామసభ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సిఎం






**ఖమ్మం, మార్చి 31 (మనం బ్యూరో):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.
రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు మంగళ వారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డుసభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణ, ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన 16లో..



## మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు...

### టౌన్ ప్లానింగ్, శానిటరీ విభాగాల్లో ప్రధానంగా తనిఖీలు

**సత్తుపల్లి, మార్చి 31 (మనం న్యూస్) :** సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు చేపట్టారు. టాక్స్ కలెక్షన్ చాలా నిధానంగా ఉండటం, రెవెన్యూ విభాగం తో పాటు టౌన్ ప్లానింగ్, శానిటరీ విభాగాల్లో ప్రధానంగా తనిఖీలు చేపడుతున్నట్లు ఏసీబీ డిఎస్పి వై రమేష్ తెలిపారు. ఈ విభాగాల పైనే ఫిర్యాదులు అందాయని, ఆ మేరకు విచారణ జరుగుతోందని వివరించారు. సర్ ప్రైజ్ చెకింగ్ లో భాగంగా ముగ్గురు ఎస్ఐ లతో పాటు మొత్తం 18 మంది అధికారులు స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని పలు విభాగాలలో ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా వీరిలో కొంతమంది రెండవ బృందంగా ఏర్పడి మున్సిపల్ కమిషనర్ తో పాటు మేనేజర్ల ఇళ్లలో కూడా సోదాలు నిర్వహించారు. సంబంధిత ఫైళ్లను, మంగళవారం అటెండెన్స్ ప్రకారం విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరినీ వ్యక్తిగతంగా విచారిస్తున్నామని పూర్తి వివరాలు అందాక విచారణ వివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



- సదుపాయాలపై నిర్లక్ష్యం సహించబోం
- కలెక్టర్ అంకిత్
- జూలూరుపాడు మండల పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు
- ఆహారం పదార్థాల నాణ్యత పరిశీలన

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31 (మనంప్రతినిధి):** విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సదుపాయాలపై నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని జిల్లా కలెక్టర్ అంకిత్ హెచ్చరించారు. మంగళవారం జూలూరుపాడు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం , జూనియర్ కళాశాల, అలాగే పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయి, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతులు, పరిపాలనా వ్యవస్థపై సమగ్రంగా పరిశీలించారు. మొదటగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్, ఎనిమిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు తీసుకుంటున్న టిఫిన్, భోజన నాణ్యతపై ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయాన్ని నిర్ధారించుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యపుస్తకాన్ని చదివించి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. సిలబస్ పూర్తిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, కిచెన్ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, బీట్రూట్ వంటి కూరగాయలు అందించకపోవడంపై సిబ్బందిని 16లో..

మనం



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాధపాలెం

## 2న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, మార్చి 31(మనం న్యూస్):** ఏప్రిల్ 2న ఉదయం 10 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి, వారి విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### 3న దొడ్డి కొమురయ్య జయంతి...

ఏప్రిల్ 3న ఉదయం 10 గంటలకు ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ వద్ద శ్రీ దొడ్డి కొమురయ్య జయంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణకు గడువు పొడిగింపు

### ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు

### ఏప్రిల్ 8 వరకు ఆన్లైన్ నమోదు గడువు

**ఖమ్మం, మార్చి 31(మనం న్యూస్):** షెడ్యూల్ కులాల అభ్యర్థుల కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 క్రింద బ్యాంకు లింకేజీతో ఆర్థిక మద్దతు, బ్యాంకు లింకేజీ లేని పథకాలను కల్పించేందుకు ఫేజ్-1, ఫేజ్-2లకు సంబంధించిన ఆన్లైన్ నమోదు గడువును ఏప్రిల్ 8 వరకు పొడిగించినట్లు ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు (టొఘుర్ఘుటఛిజుజౌ.జీ) వెబ్ సైట్ ద్వారా ఏప్రిల్ 8 లోపు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకొని, నమోదు చేసుకున్న దరఖాస్తుకు సంబంధిత పత్రాలను జతచేసి ఎంపీడీఓ/ మునిసిపల్ కార్యాలయంలో సమర్పించాలని, గడువు లోగా సమర్పించని దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోబడవని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల ఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సి కార్పొరేషన్ ఇడి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొండెక్కిన చికెన్ ధరలు

### తక్కువ మార్జిన్ తో ఇబ్బంది పడుతున్న చికెన్ షాప్ యజమానులు - నేడు బంద్‌కు పిలుపు



**ఖమ్మం, మార్చి 31(మనం న్యూస్):** పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి. అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యా పా ం ఁ ు ల ు . సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు, పనిచేసే వర్కర్లకు జీతాలు, కరెంట్ బిల్లు కట్టుకోవాలి. ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు రి.నెం. 57/2004 ) అధ్యక్షులు పార సత్యనారాయణ అన్నారు. తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నామని, చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని కోరారు. పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బందు కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం, మయూరి శ్రీను, భవాని రాము, మధుపాల్ రెడ్డి, మురళి, యాసిన్, వాసు, ఉదయ్, నరేష్, శేషగిరిరావు , హన్మంతరావు, శేఖర్, రెహమాన్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో రూ. కోట్లు ఆదా

### ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మేయర్

### టిజిఎస్ఆర్టిసి ఆధ్వర్యంలో అభినందన సభ



**ఖమ్మం, మార్చి 31(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఒకటైన టీ.జీ.ఎస్.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం (మహాలక్ష్మి పథకం) మొదలైన నుంచి మార్చి 30, 2026 వరకు పది కోట్ల రూపాయల విలువైన మొత్తం లబ్ధిదారులకు ఆదా అయిన నేపథ్యంలో, ఖమ్మం నూతన బస్టాండ్లో ఉమ్మడి ఖమ్మం రీజియన్ రీజనల్ మేనేజర్ ఎ.సరిరాం అధ్యక్షతన అభినందన సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఖమ్మం మేయర్ పి. నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా హాజరయ్యారు. మహాలక్ష్మి పథకం వల్ల వివిధ వర్గాల మహిళలు ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారో వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.అధ్యక్షత వహించిన రీజనల్ మేనేజర్ ఎ.సరిరాం మాట్లాడుతూ, మహిళా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచామని, సదరు బస్సులను పూర్తిగా సద్వినియోగం చేసుకునే మహిళలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంపూర్ణంగా మహాలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకున్న 5 మంది మహిళా ప్రయాణికులకు శాలువాలతో సన్మానించి, బహుమతులు అందజేశారు. స్థానిక డిపో మేనేజర్ ఎం. శివ ప్రసాద్, అకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, డిపో సిబ్బంది, మహిళా ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మానవత్వానికి మారుపేరు యలమందల జగదీష్

### – రెండు పేద కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ

**ఖమ్మం, మార్చి 31(మనం న్యూస్):** ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వానికి మారుపేరుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం, 1వ డివిజన్ లో మంగళవారం బోడ నాగేశ్వరరావు (చిన్న), బోడ ఉమ అనారోగ్యంతో మరణించి అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి జగదీష్ మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. పేదవారికి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు. మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం, జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, జగదీష్ యువసైన్యం మంచాల నాగ, తోట సతీష్, ఆంగోతు కిషోర్, కంచర్ల శేఖర్, పందుల కార్తిక్, ఉప్పెర్ల ఉదయ్, కొండా రాకేష్, బొమ్మకంటి జగదీష్, లింగనబోయిన నవదీప్, మంచాల రాజు, లింగనబోయిన హేమంత్, మల్లు భరత్, రాగం పండు, వనపర్తి ఉదయ్, తేజావత్ బాలకృష్ణ, కుమ్మరకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి లో మహావీర్ జయంతి వేడుక



**ఖమ్మం, మార్చి 31(మనం న్యూస్):** స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో మహావీర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి వారి మహావీరుడు చిత్రపటానికి పూలమాలను అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ జైన మతం 24వ తీర్థంకరుడు అయిన మహావీర్ అహింసా మార్గాన్ని పాటించాలని ప్రబోధించిన జైనమత ప్రచారకుడు అని అతను సిద్ధాంతాలు సమాజాన్ని ఎంతో ప్రభావితం చేశాయని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహావీరుడు క్షత్రియ కుటుంబంలో జన్మించి 36వ యేట సన్యాసాన్ని స్వీకరించి జైన మతం పట్ల ఆకర్షతులై అహింసా సిద్ధాంతాన్ని పాటించమని ప్రబోధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### త్రివేణి లో డాక్టర్ ఆనంది గోపాల్ జోషి జయంతి వేడుక

స్థానిక త్రివేణి ఉన్నత పాఠశాలలో ఆనంది గోపాల్ జోషి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి జోషీ చిత్రపటానికి పూలమాలను అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ భారతదేశంలోని తొలి మహిళ డాక్టర్ ఆనంది గోపాల్ జోషి అనీ, ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుపుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి






## సీపీ సునీల్ దత్

**నేలకొండపల్లి మార్చి 31(మనం న్యూస్) :** రోడ్డు భద్రత ప ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని తద్వారా ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్ గా ఉండొచ్చని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని శ్రీకర ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, ప్రాణ నష్టాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి' ప్రణాళికలో భాగంగా రహదారి భద్రతపై ప్రతి ఇంటికి సందేశం చేరాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను మానుకోవాలని సూచించారు. ప్రమాద బాధితులను ఆదుకునే వారికి ప్రభుత్వం 'రహవీర్' పురస్కారంతో నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం సీపీ, ఏసిపి, ఎస్సై లను శాలువతో ఘనంగా సన్మానించారు ఇతర అనంతరం రహదారిపై వేగ నియంత్రణ సూచిక



బోర్డులను ఆయన స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపి తిరుపతి రెడ్డి, ఎస్ఐ సంతోష్, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్ అనాసాగరం, మోటాపురం బోదులబండ రాయగూడెం గ్రామ సర్పంచ్లు బొడ్డు రాంబాబు, ఏలూరి రామారావు, కట్టెకోల నాగార్జున, బోయిన వేణు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, ఆరెకట్ల గురవయ్య, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, నంబురి రామారావు, సర్పంచులు, ఆటో యూనియన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికి ఆదర్శం ముదిగొండ తిరుపతి రావు

## పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ రావు మండల అధ్యక్షులు కే.భిక్షం



**తిరుమలాయపాలెం, మార్చి 31 (మనం న్యూస్)** ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావానికి ముది గొండ తిరుపతి రావు ఎస్.ఏ. (బయోసైన్స్) ఆదర్శంగా నిలిచారని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ రావు తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు కే. బిక్షం అన్నారు. మంగళవారం పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముదిగొండ తిరుపతి రావు పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, మూడు దశాబ్దాల పాటు ఎన్నో పాఠశాలల్లో సేవలందించి వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన గొప్ప ఉపాధ్యాయుడిగా తిరుపతి రావు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. జూలూరుపాడు మండలం నల్లబండబోడు పాఠశాలలో సెకండ్ గ్రేడ్ టీచర్‌గా ఉపాధ్యాయ వృత్తిలో అడుగుపెట్టిన ఆయన అంచెలంచెలుగా ఎదుగుతూ 1997 నుంచి 2003 వరకు కొమ్ముగూడెం పాఠశాలలో, 2003 నుంచి 2011 వరకు తల్లాడ మండలం ఎంపీపీఎస్ తల్లాడ పాఠశాలలో, 2011 నుంచి 2025 వరకు ఖమ్మం రూరల్ మండలం కామంచికల్లు ఎంపీపీఎస్ పాఠశాలలో సేవలందించారు. అనంతరం రఘునాథపాలెం మండలంలో విధులు నిర్వహించి, 2025లో బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొంది పిండిప్రోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా గ్రామంలో ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు విశేషంగా శ్రమించారని కే. బిక్షం తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రేమ, సహచర ఉపాధ్యాయులతో అనుబంధం, సమాజం పట్ల బాధ్యతతో తిరుపతి రావు గారు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆయన పదవీ విరమణ పొందడం సంతోషకరమైనదే అయినా, పాఠశాలలో ఆయన లేని లోటు ఎప్పటికీ ఉంటుందని అధ్యాపకులు, విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారని పేర్కొన్నారు. చివరగా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలుకుతూ భవిష్యత్తులో ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. వీడ్కోలు సభకు పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామవరపు బాబు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో టిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి జె నాగేశ్వరరావు గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త ఉప సర్పంచ్ చామకూరి రాజు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రిస్టియన్లకు ఎస్సీ రిజర్వేషన్ యధావిధిగా కొనసాగించాలి

## సుప్రీంకోర్టు పున:పరిశీలన చేయాలి

## తహశీల్దార్‌కు దళిత క్రిస్టియన్లు వినతి పత్రం అందజేత



**తిరుమలాయపాలెం, మార్చి 31 (మనం న్యూస్)** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో దళిత క్రిస్టియన్లకు ఎస్సీ రిజర్వేషన్ హోదా కల్పించాలని, ఈ అంశంపై సుప్రీంకోర్టు పునర్‌పరిశీలన చేసి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని దళిత క్రిస్టియన్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. మతం మారినంత మాత్రాన కులం మారదని, కుల వివక్ష కూడా అంతరించిపోదని వారు పేర్కొన్నారు. దళితులు క్రిస్టియన్ మతాన్ని స్వీకరించినప్పటికీ వారు ఎదుర్కొంటున్న సామాజిక వెనుకబాటు, వివక్ష, అణచివేత యథాతథంగానే కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ హోదాను రద్దు చేయడం బాధాకరమని, ఇది రాజ్యాంగబద్ధ హక్కులపై దెబ్బ కొట్టినట్లేనని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోవాలని ఎక్కడా లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగం కులానికి, మతానికి ప్రత్యక్ష సంబంధం లేదని చెబుతోందని, అందువల్ల దళితులు క్రిస్టియన్ అయినా వారిని ఎస్సీలుగానే పరిగణించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రత్యేక చట్టం తీసుకువచ్చి దళిత క్రిస్టియన్లకు ఎస్సీ రిజర్వేషన్ హోదా కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత క్రిస్టియన్లకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్, మాజీ సర్పంచ్ గడ్డికోపుల రాజు, టేకుమట్ల బాబు, పప్పుల విజయ్ కుమార్, ఉండేటి ధర్మరాజు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు గొర్రెపాటి వీరస్వామి, నూక తొట్టి సాల్మన్ రాజు, పప్పుల శ్రీనివాసరావు, కామల్ల వీరయ్య, కొప్పుల బాబి, కాసి మల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు

మనం



# పాలేరు

**కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం**

# మంత్రి పొంగులేటి పై బిఆర్ఎస్ నేతల విమర్శలను ఖండించిన లింగాల



**తిరుమలాయపాలెం మార్చి 31 (మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై బిఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేయడం సరైంది కాదని అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజాసంఘాల రాష్ట్ర చైర్మన్ లింగాల రవికుమార్ అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాడు పొంగులేటిని రాజకీయంగా అడ్డుకోవాలని ఎన్ని కుట్రలు చేసినా ప్రజల ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర వహించి రాష్ట్ర అభివృద్ధికి పొంగులేటి ఎంతో కృషి చేస్తున్నారని లింగాల అన్నారు పొంగులేటి నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నారని రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడిగా పొంగులేటి కి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు పొంగులేటిపై పసలేని ఆరోపణలు చేస్తున్నారని లింగాల రవికుమార్ అన్నారు పొంగులేటిని రాజకీయంగా ఎదుర్కోలేక రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారని గృహ నిర్మాణ శాఖామంత్రిగా వేలాది మందికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నారని పొంగులేటి అంటే జనం జనం అంటే పొంగులేటి అని లింగాల స్పష్టం చేశారు

# అట్టహాసంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రమాణ స్వీకారోత్సవం...

## ఎలాంటి త్యాగాలాకైనా సిద్ధం

## రాష్ట్ర అధ్యక్షులు మారం, ప్రధాన కార్యదర్శి ముజీబ్





**తిరుమలాయపాలెం మార్చి 31 (మనం న్యూస్)** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగనికైనా సిద్ధమని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి లోని టీఎన్జీవో భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు గా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సంగతి విధితమే. ఈ సందర్భంగా వారు భాద్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమానికి హాజరైన ఉద్యోగ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం సంక్షేమం, సమస్యల పరిష్కారించే ఎజెండాతో నిర్మాణమైందని అదే లక్ష్యంతో ఎనిమిది దశబ్దాలుగా నిరంతరం పాటుపడుతోందని చెప్పారు. నూతంగా కార్యవర్గంలోకి వచ్చిన వారు సంఘ నియమావాళికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. అలాగే ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలో ప్రతినిధ్యం కల్పించినందుకు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, టిఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, నాయకులు బిట్టా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు...

## కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి గా జయపాల్...

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలోకి తీసుకున్న జడ్ ఎస్ జయపాల్ కు రాష్ట్ర సంఘం ప్రచార కార్యదర్శి పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లు జయపాల్ ను ఘనంగా సన్మానించారు. సంఘం ప్రతిష్ట ఇనుమాడించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు ఈసందర్భంగా జయపాల్ మాట్లాడుతూ తనకు పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. తనకు కేంద్ర సంఘం లో అవకాశం కలిపించినదుకు అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపేరు కేంద్ర సంఘానికి ప్రతిపాదించినందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గప్రసాద్, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు...

మనం
జనం కోసం అక్షర యజ్ఞం



# వైరా

వైరా - కారేపల్లి - కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు

## త్వరలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభం
### గ్రీన్ ఫీల్డ్ హైవే ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**వైరా, మార్చి 31 (మనం న్యూస్)** : వైరా మండలం గ్రీన్ ఫీల్డ్ హైవే (ఎన్ హెచ్ ఏ ఐ )ను ప్రాజెక్టు మేనేజర్ దివ్య తో కలిసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. త్వరలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సోమవరం గ్రామం నుంచి వైరా పట్టణం రింగ్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. వైరా రింగ్ రోడ్ సెంటర్ నందు రోడ్డు ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.వాహనదారులు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగాఉండాలని, వాహనదారులు సీట్ బెల్ట్, హెల్మెట్లు ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో వైరా ఏసీపీ సారంగపాణి, సిఐ వెంకటప్రసాద్, ఎస్సైలు పాల్గొన్నారు.



## అంగన్వాడి పిల్లల హాజరు శాతం పెంచాలి
### సిడిపిఓ దయామణి

**కారేపల్లి, మార్చి 31 (మనం న్యూస్) :** అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని,85 శాతం తగ్గకుండా చూడాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లదేనని సిడిపిఓ దయామణి తెలిపారు. సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి సెక్టార్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల హాజరు శాతం తగ్గితే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.కేంద్రంలో ఉండాల్సిన మౌలిక సదుపాయాలకి సంబంధించి 90 గురించి ఆమె వివరించారు. సమయానుసారంగా ఉన్నత అధికారులకు ఖచ్చితమైన నివేదికలు సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో సూపర్వైజర్ రాదమ్మ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## పాము కాటుకు మహిళ మృతి

**కొణిజర్ల, మార్చి 31 (మనం న్యూస్):** పాము కాటుతో ఓ మహిళ మృతి చెందిన విషాద ఘటన కొణిజర్ల లో చోటుచేసుకుంది. అన్నవరం గ్రామానికి చెందిన బాణోతు వాలి(45) తన భర్త చిన్న శ్రీను తో కలిసి మంగళవారం మొక్కజొన్న చేనులో కూలి పనికి వెళ్ళింది. ఈ క్రమంలో పాము కాటుకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సంఘటన స్థలానికి కొనిజర్ల ఎస్సై సూరజ్ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతురాలికి భర్త ఇద్దరు కొడుకులు ఉన్నారు.



## ప్రజల సౌలభ్యం కోసమే అభివృద్ధి పనులు
### సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ సుజాత

**కారేపల్లి, మార్చి 31 (మనం న్యూస్) :** సింగరేణి మండల పరిధిలోని పాటిమీదిగుంపు గ్రామంలో సిసి రోడ్డు పనులను సర్పంచ్ గుగులోతు సుజాత మంగళవారం ప్రారంభించారు ఈజీఎస్ పథకంలో భాగంగా మూడు లక్షల నిధులతో మంజూరు కాబడిన రోడ్డును బచ్చలి బుజ్జమ్మ ఇంటి నుండి భాస్కర్ ఇంటి వరకు సిసి రోడ్డు పనులను చేపట్టినట్లు సర్పంచ్ సుజాత సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంజుల,వార్డు సభ్యులు విజయ,ఈసం రమేష్, నాయకులు బాలకృష్ణ,సంతోష్, రమేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## విజయ ఇంజినీరింగ్‌లో సందడి చేసిన ఫేర్‌వెల్ వేడుకలు

**కొణిజర్ల, మార్చి 31 (మనం న్యూస్) :** విజయ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులు ఆత్మీయంగా ఫేర్‌వెల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం కొణిజర్ల మండలం తనికెళ్ళ విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఫేర్‌వెల్ కార్యక్రమం విద్యార్థుల సందడితో ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమం ప్రారంభంలో జూనియర్ విద్యార్థులు సీనియర్లకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాటలు, నృత్యాలు, వినోదాత్మక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తమ సీనియర్లతో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ వేడుకలు స్నేహభావం, ఆనందం, అనుబంధాల సమ్మేళనంగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థి దశలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలిచిపోతాయని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు కూడా అలవర్చుకోవాలని సూచించారు. ఇక్కడ నేర్చుకున్న విలువలు, క్రమశిక్షణ భవిష్యత్తులో ప్రతి అడుగులో దోహదపడతాయని అన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా తమ జ్ఞానాన్ని వినియోగించుకోవాలని, ఎక్కడ ఉన్నా కళాశాల పేరును గర్వంగా నిలబెట్టాలని ఆకాంక్షించారు. విఫలాలు వచ్చినా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగితే విజయాన్ని తప్పక సాధించగలరని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. చిన్నయ్య మాట్లాడుతూ, కళాశాలలో గడిపిన నాలుగు సంవత్సరాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి బాధ్యతాయుత పౌరుడిగా ఎదగాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయేషా తరుణం, డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏవో డాక్టర్ ఫరీద్ బాబా, డాక్టర్ పి. హరి ప్రసాద్, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





## ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం
### తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్

**తిరుమలాయపాలెం మార్చి 31 (మనం న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు అందులో భాగంగా మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఆటో యూనియన్, , విద్యార్థులు, స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానా విధించడం తిరిగి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటారని ఉద్దేశ్యమేనని అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాద రహిత జిల్లాగా నిర్మించేందుకు సమావేశానికి వచ్చిన అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టంగా స్పష్టం చేశారు. ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్ గా గుర్తించి నగదుతో ప్రోత్సాహిస్తుందని, పోలీసులు గౌరవం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. రోడ్డు ప్రమాదాల జరగకుండా వేగం నియంత్రణ సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల సర్పంచ్ లు రాజకీయ పార్టీల నాయకులు స్వచ్ఛంద సంస్థలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఆర్ఈజీఎస్ కింద మంజూరైన 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం
### గ్రామ సర్పంచ్ నల్లమల్ల కీర్తి

**తిరుమలయపాలెం మార్చి 31 (మనం న్యూస్)** గ్రామాలలో రహదారుల నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. 2025-26 సంవత్సరంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రహదారుల నిర్మాణ పనులు చేపడుతున్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సిసి ఈ రోడ్ల ప్రారంభం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ గ్రామ సర్పంచ్ నల్లమల్ల కీర్తి మాట్లాడుతూ గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు ప్రారంభం కావటం తొ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా కలుసుకొని అభివృద్ధి ఫలాలను పంచుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, గ్రామాలలో రోడ్లు నిర్మాణం చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని చెప్పారు. త్రాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, ఉపసర్పంచ్ పాలకుర్తి వీరస్వామి, వార్డు నెంబర్ గడ్డి కొప్పుల సుధాకర్, గ్రామ పెద్దలు చింతలపూడి రామారావు, అర్తిమల్ల లక్ష్మీనారాయణ, బెల్లం శ్రీధర్, గద్దల సుధాకర్, కొర్లపాటి దాసు గుండమల్ల నరేష్, కొర్లపాటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు



# మహాలక్ష్మి పథకం విజయోత్సవ అభినందన సభ





**మధిర, మార్చి31(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం మధిర డిపోలో అభినందన సభ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు జరిగి, మహిళలు సుమారు రూ10,000 కోట్ల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. మధిర డిపో మేనేజర్ ఆర్. రామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మున్సిపాలిటీ చైర్పర్సన్ సామినేని సుజాత, కోన ధని కుమార్, 10వ వార్డ్ కౌన్సిలర్ బోడెపుడి రేవతి, మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిడమనూరి వంశీకృష్ణ, టి.వి. రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. అలాగే ఈ పథకం ద్వారా మహిళలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, సామాజికంగా మరియు ఆర్థికంగా వారికి బలాన్ని అందిస్తోందని తెలిపారు. అనంతరం ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఐదుగురు మహిళలను శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, ఆర్పీలు , టౌన్ మిషన్ కోఆర్డినేటర్ (మెప్మా) మరియు మధిర డిపో సిబ్బంది, మహిళా ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# హై కేర్ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలు విజయవంతం

**ఎర్రుపాలెం, మార్చి 31(మనం న్యూస్):** ఎర్రుపాలెం మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో గత నెల రోజులుగా కొనసాగిన హై కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిశాయి. రెండు రాష్ట్రాల నుంచి భారీగా జట్లు పాల్గొనడంతో ఈ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో జట్లు క్రీడాస్ఫూర్తితో పోటీ పడగా, ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి. చివరకు మొదటి స్థానం -- వేమిరెడ్డి వెంకటరెడ్డి మెమోరియల్, బుచ్చిరెడ్డిపాలెం జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచింది.

రెండవ స్థానం -- వినోద్ 11 జట్టు
మూడవ స్థానం -- హోమ్ గ్రౌండ్స్
నాలుగవ స్థానం -- జమలాపురం
ఐదవ స్థానం -- విజయవాడ
ఆరవ స్థానం -- రామానుజవరం జట్లు కైవసం చేసుకున్నాయి.

ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడంలో దాతల సహకారం ఎంతో ముఖ్యపాత్ర పోషించింది. ముఖ్యంగా భీమవరం గ్రామానికి చెందిన కేపిఆర్ హోమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి గారు అందించిన ఆర్థిక సహాయం మరియు ప్రోత్సాహం విశేషంగా నిలిచింది. అలాగే హై కేర్ హాస్పిటల్స్ అధినేతలు జంగా నవీన్ రెడ్డి , జంగ ప్రవీణ్ రెడ్డి పోటీల నిర్వహణలో పూర్తి స్థాయిలో సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ టోర్నమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించిన యువతపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. వారి కృషి, సమన్వయం, క్రమశిక్షణ వల్లే పోటీలు ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా సాగాయని నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా మ్యాచ్‌లను నిష్పాక్షికంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించిన అంపైర్ల సేవలను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ టోర్నమెంట్‌లో సుమారు 60 జట్లు పాల్గొనడం విశేషంగా నిలిచింది. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు హాజరై మ్యాచ్‌లను ఆస్వాదించారు. ఇలాంటి రెండు రాష్ట్రాల స్థాయి పోటీలు గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాభివృద్ధికి తోడ్పడటమే కాకుండా యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలుస్తాయని క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు.



# ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం

**ఖమ్మం, మార్చి 31(మనం న్యూస్):** మయూర్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(రిజిస్టర్డ్) ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ఫోటోకి పాలభిషేకం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్యా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(రిజిస్టర్డ్) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మౌనం వీడాలని అన్నారు . సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి కి ఉద్యమకారుల అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం, రడం సురేష్, లింగన బోయిన సతీష్ , బత్తిన మధుగౌడ్, రవిచంద్ర చౌహాన్, ఎస్ డి బురాన్, ఆసిఫ్, దరిపల్లి వీరబాబు, భుక్య శ్రీనివాస్ నాయక్, అజ్మీరా వీరన్న నాయక్, ఎస్.కే.సలీం, గాజుల రవి, మెట్టు వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్, దొడ్డా శ్రీనివాస్ రెడ్డి, రవీంద్ర నాయక్, కొట్టే ఉపేందర్, గాలి రాము గౌడ్, యాకుబ్, బచల పద్మాచారి, యస్.కే. నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# మధిర

మధిర - ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ




## మధ్యాహ్న భోజన కార్మికులకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

### వినతి పత్రం అందించిన మధ్యాహ్న భోజన కార్మికులు

**మధిర టౌన్, మార్చి 31 (మనం న్యూస్) :** మధ్యాహ్న భోజన కార్మికులకు ఫిక్స్ వేతనం 10000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మధిర మండలం మధ్యాహ్న భోజన కార్మికులు సిఐటి ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ఫిక్స్ వేతనం 10000 ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు, స్కూలుకు మౌలిక వసతులు కల్పించాలని, గ్యాస్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా ఇవ్వాలని, వంట కు అవసరమైన సరుకులను ప్రభుత్వమే అందించాలని, వంట మనిషికి కాటన్ చీరలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ కార్యాలయంలో సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటి నాయకులు పడకండి మురళి, మధ్యాహ్న భోజన కార్మికులు గౌర్రాజు ధనలక్ష్మి, చిన్ని, పర్జానా బేగం, సోమ అరులమ్మ, కనకదుర్గ, తిరుపతమ్మ, పద్మ, కృష్ణారెడ్డి, భారతి, నర్మద తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

### జిల్లా పశువైద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**ముదిగొండ మార్చి 31 (మనం న్యూస్) :** మండలంలోని యడవల్లిడ యడవల్లి లక్ష్మిపురం గ్రామాల్లో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య అధికారి పురంధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఏప్రిల్ 10వ తేదీ నాటికి టీకాల కార్యక్రమాన్ని పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. రైతులతో మాట్లాడి పశుగ్రాసాలు సుమారు 75% రాయితీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని, కుత్రిమ గర్భధారణ లేడి దూడ పుట్టించే గర్భధారణకు అనుకూలమైన వీర్యకాణాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు మేలుజాతి పశుసంపదను పెంచుకోవాలని సూచించారు. అనంతరం ముదిగొండలోని పశువైద్యశాలను సందర్శించి రోజువారీ చికిత్సలు, కృత్రిమ గర్భధారణ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అశోక్ కుమార్, సిబ్బంది ఇందిర, బాలాజీ సింగ్, కల్పన, గోపాలమిత్రలు మరియు మైత్రి సభ్యులు పాల్గొన్నారు. యడవల్లి గ్రామ సర్పంచ్ భారతమ్మ, వై. లక్ష్మీపురం గ్రామ ఉపసర్పంచ్ ఎం. శంకర్ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి

**– జిల్లాలో దిగుబడి అంచనా మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం**
**– జిల్లాలో మొత్తం 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**
**– ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389, బి గ్రేడ్కు 2369 రూపాయలు**
**– సన్న రకం వడ్లకు అదనంగా 500 బోనస్**
**– జిల్లా కలెక్టర్ అంకిత్**




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 31 (మనంప్రతినిధి):** యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్లు, వ్యవసాయ, సహకార, డీఆర్డీఏ, తూనికలు-కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని, అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్కు రూ. 2369 ధరలు నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, అవసరమైన ఏర్పాట్లపై చెక్లిస్ట్ జారీ చేసి, దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్పోస్టుల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్చార్జ్, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్కు లింక్ అయిన మొబైల్ నెంబర్కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచి, ఆన్లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, వాటి వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు సిద్ధంగా ఉంచాలని, బ్యానర్ల ద్వారా మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలు, అధికారుల సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సన్న వడ్లు, దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే ప్రక్రియ పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ సమయంలో రైతు తప్పనిసరిగా హాజరుగా ఉండాలని తెలిపారు. తూకపు పరికరాలను తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు,పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ బాబు , పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ , వ్యవసాయ అధికారి బాబురావు, తూనికలు-కొలతల అధికారి మనోహర్, మార్కెటింగ్ అధికారి నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మనం కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ - సింగరేణి

# గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు

**– డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి**
**– విద్యార్థుల చదువుపై సంతృప్తి**
**– గ్రంథాలయ అభివృద్ధికి సహకారం, హామీ**
**– గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి అభిప్రాయపడ్డారు.**




**కొత్తగూడెం టౌన్, మార్చి 31 (మనం న్యూస్):** జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని మంగళవారం గ్రంథాల చైర్మన్ ఆహ్వానం మేరకు గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబుతో ఆమె జిల్లాలోని గ్రంథాలయాల పనితీరుపై ముచ్చటించారు అనంతరం గ్రంథాలయంలోని సదుపాయాలను పరిశీలించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు గ్రంథాలయంలో క్రమశిక్షణతో చదువుకుంటున్న తీరు చూసి ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను సందర్శించి, గ్రంథాలయ అభివృద్ధి ద్వారా పలువురు ఉద్యోగాలు సాధించిన విషయాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు ఒక్కటే జీవితాన్ని తీర్చిదిద్దగలరని, విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయగలరు" అని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. గ్రంథపాలకురాలు జి. మణిమృదుల పనితీరును ప్రత్యేకంగా అభినందించిన ఆమె, గ్రంథాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కనకాల నవీన్ కుమార్ , సిరిపురపు జస్వంత్ సాయి విద్యార్థిని విద్యార్థులు పాఠకులు ఇతరులు పాల్గొన్నారు.

# పోషణ అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**– రాష్ట్ర మహిళా ,శిశు, సంక్షేమ శాఖ సెక్రెటరీతో భేటీ అయిన ప్రో: కోదండరాం**





**కొత్తగూడెం టౌన్, మార్చి 31 (మనం న్యూస్):** రాష్ట్రంలో పోషణ అభియాన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ మంగళవారం నాడు స్థానిక సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అనితా రామచంద్రన్ తో ప్రొఫెసర్ కోదండరాం భేటీ అయ్యారు. రాష్ట్రంలో పోషణ అభియాన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలైనటువంటి ఉద్యోగ భద్రత, కాంట్రాక్ట్ రెన్యువల్ పొడిగింపు, జీతభత్యాలు పెంపు,హెల్త్ ఇన్సూరెన్స్ , శాఖలోని మెటర్నటీ సెలవల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలపై పోషణ అభియాన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పొనుగోటి సంపత్ నేతృత్వంలో పలు సమస్యలపై కోదండరాం చర్చించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ దేశంలోనే పోషణ అభియాన్ పథకం అమలులో తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందని, ఈ యొక్క పథకం అమలుకై , అంగనవాడి కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న పోషణ అభియాన్ సిబ్బంది అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా మారుతున్న కాలానుగుణంగా వారి జీతభత్యాలు పెంపుదలకు కృషి చేయాలని, క్రమం తప్పకుండా వారి యొక్క కాంట్రాక్టు క్రమబద్ధీకరణ పొడిగించాలని, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య భద్రతతో కూడిన ప్రభుత్వ పాలసీలు అమలుపరిచే విధంగా ప్రణాళిక రూపొందించాలని, పని భారం పెరగకుండా మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఉండాలంటే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు సిబ్బందికి అందజేసినట్లయితే అంగన్వాడి సేవలు సులభతరం అవుతాయని కోదండరాం తెలిపారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆదేశానుసారం రాష్ట్రంలో పోషణ అభియాన్ పథకం పగడ్బందీగా అమలు అవుతుందని, క్షేత్రస్థాయిలో పోషణ అభియాన్ సిబ్బంది అందిస్తున్న సేవల ఆధారంగానే దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి నీతి అయోగ్ ద్వారా ప్రత్యేకమైన గుర్తింపు లభించింది అని, ఉద్యోగుల కాంట్రాక్ట్ రెన్యూవల్ విషయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ పోర్టల్ లో సాంకేతిక సమస్య ఏర్పడడంతో ఈ ఆర్థిక సంవత్సరం కాంట్రాక్ట్ క్రమబద్ధీకరణ కొద్దిగా ఆలస్యం జరిగిందని, ఈ రెండు మూడు రోజుల్లో ఆ సమస్యను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ఉద్యోగుల జీతభత్యాల పెంపునకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రతిపాదనను పంపించడం జరిగిందని అది త్వరలో అమలుపరుస్తామని, ప్రతి ఉద్యోగికి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి అతి తక్కువ ప్రీమియంతో కూడిన హెల్త్ పాలసీ వర్తించే విధంగా, ఆ యొక్క మొత్తం కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందని, అంగనవాడి టీచర్లకు అందజేస్తున్న మొబైల్ సేవలను పోషణ అభియాన్ సిబ్బందికి కూడా అందే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని, పోషణ అభియాన్ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అంగనవాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవల నాణ్యతలను పర్యవేక్షిస్తూ పిల్లలు, గర్భిణీలు, బాలింతలు మరియు కిశోర బాలికల ఆరోగ్య స్థితిగతులు ఎప్పటికప్పుడు ప్రత్యేక నివేదిక తయారుచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలని అనిత రామచంద్రన్ పేర్కొన్నారు. ఈ యొక్క సమావేశంలో పోషణ అభియాన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పొనుగోటి సంపత్, రాష్ట్ర కార్యదర్శులు నాగులవంచ సతీష్, శైలజ, సరిత తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం




# కొత్తగూడెం నియోజకవర్గం

కొత్తగూడెం కార్పొరేషన్ - చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

# సుజాతనగర్‌లో అక్రమ ఇసుక, మట్టి తవ్వకాలు

**– పర్యావరణానికి ముప్పు,**
**అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం**



**సుజాతనగర్, మార్చి 31 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ పరిధిలో అక్రమంగా ఇసుక మరియు మట్టి తవ్వకాలు అడ్డగోలుగా కొనసాగుతున్నాయి. పగలు-రాత్రి తేడా లేకుండా యంత్రాలతో తవ్వకాలు జరుపుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితిపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణానికి తీవ్రమైన నష్టం కలుగుతోంది. ఇసుక తవ్వకాల కారణంగా భూగర్భ జలాల మట్టాలు తగ్గిపోవడం, చెరువులు, వాగుల సహజ ప్రవాహం దెబ్బతినడం జరుగుతోంది. మట్టి తవ్వకాల వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు వ్యవసాయం దెబ్బతింటోంది. భారీ గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారితీసే పరిస్థితులు నెలకొంటున్నాయి. వర్షాకాలంలో ఈ గుంతలు నీటితో నిండిపడి ప్రాణాపాయ పరిస్థితులు సృష్టించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా, అక్రమ రవాణా కారణంగా గ్రామీణ రహదారులు దెబ్బతినడం, దుమ్ము కాలుష్యం పెరగడం వల్ల ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతోంది. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, అక్రమ తవ్వకాలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుని పర్యావరణాన్ని సంరక్షించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.



## ప్రతి విద్యార్థి బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదగాలి: డిఎస్పి ఆదినారాయణ



**చుంచుపల్లి,మార్చి 31 (మనం న్యూస్)** చుంచుపల్లి మండలంలో గల రామ్ నగర్‌లోని ఎస్ ఆర్ డీజీ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిఎస్పి ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజంపై బాధ్యతాయుతమైన పౌరుడిగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న అవినీతి, డ్రగ్స్ వంటి సమస్యలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. చుట్టుపక్కల జరుగుతున్న అవినీతిపై జాగ్రత్తగా ఉండి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ ఆర్ కొత్తగూడెం జోనల్ ఇంచార్జ్ సతీష్, ఎస్సై రవికుమార్, పాఠశాల ప్రిన్సిపల్ తిరుమల్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వేపలగడ్డలో డ్రైనేజ్ సమస్య తీవ్రం

***-- నిల్వ నీటితో వ్యాధుల ముప్పు – ప్రజల్లో ఆందోళన***





**సుజాతనగర్, మార్చి 31 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ 23వ డివిజన్ పరిధిలోని వేపలగడ్డ, చిత్తారి వెంకటప్పయ్య ప్రాంతంలో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా మారింది. డ్రైనేజ్ నీళ్లు సీసీ రోడ్డు మీదకి వచ్చి నిల్వ ఉండడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నిల్వ ఉండే మురుగు నీటి వల్ల దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అదనంగా, కాలుష్య నీటి దుర్వాసన వల్ల శ్వాస సంబంధిత సమస్యలు, చర్మ వ్యాధులు కూడా పెరుగుతున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్య సంవత్సరాలుగా కొనసాగుతున్నప్పటికీ కార్పొరేషన్ నుంచి సరైన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని, డ్రైనేజ్ వ్యవస్థను సక్రమంగా పునర్నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు

***– డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి***
***– విద్యార్థుల చదువుపై సంతృప్తి***
***– గ్రంథాలయ అభివృద్ధికి సహకారం, హామీ***



**చుంచుపల్లి,మార్చి 31(మనం న్యూస్) :** గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని మంగళవారం ఆమె గ్రంథాలయ చైర్మన్ ఆహ్వానం మేరకు గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబుతో ఆమె జిల్లాలోని గ్రంథాలయాల పనితీరుపై ముచ్చటించారు అనంతరం గ్రంథాలయంలోని సదుపాయాలను పరిశీలించారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు గ్రంథాలయంలో క్రమశిక్షణతో చదువుకుంటున్న తీరు చూసి ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించి, గ్రంథాలయ అభివృద్ధి ద్వారా పలువురు ఉద్యోగాలు సాధించిన విషయాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు ఒక్కటే జీవితాన్ని తీర్చిదిద్దగలదని, విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయగలరు" అని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు.గ్రంథపాలకురాలు జి. మణిమృదుల పనితీరును ప్రత్యేకంగా అభినందించిన ఆమె, గ్రంథాలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కనకాల నవీన్ కుమార్ , సిరిపురపు జస్వంత్ సాయి విద్యార్థిని విద్యార్థులు పాఠకులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిపై విషప్రచారం మానుకోవాలి: కాంగ్రెస్ నేతలు



**చుంచుపల్లి,మార్చి 31(మనం న్యూస్) :** విద్యానగర్ కాలనీలో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విషప్రచారాన్ని వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ప్రజల నుంచే తగిన గుణపాఠం ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ప్రజల్లో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచిన మంత్రి పొంగులేటిపై నిరాధార ఆరోపణలు చేయడం దురదృష్టకరమని అన్నారు. అసత్య ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ నేతలు రాజకీయంగా దిగజారుతున్నారని విమర్శించారు.గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో పొంగులేటి అనేక అవమానాలను ఎదుర్కొన్నారని, ఆ అనుభవాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ఆయన పాత్ర ముఖ్యమైందని పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు చేస్తున్న ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎన్ని ఆరోపణలు చేసినా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోరని స్పష్టం చేశారు.ఇకపై కూడా ఇలాంటి అసత్య ఆరోపణలు కొనసాగితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిరసనలు మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే బీఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మలు దహనం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ యువజన జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, ఊకంటి గోపాలరావు, కొత్వాల శ్రీనివాసరావు, కొత్తగూడెం ఉపమేయర్ లలిత కుమారి, మండే వీర హనుమంతరావు, వై. శ్రీనివాస్ రెడ్డి, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి : డిఎస్పీ సతీష్ కుమార్




**పాల్వంచ, మార్చి 31(మనం న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఆర్ సతీష్ కుమార్ అన్నారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని పేర్కొన్నారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరి అన్నారు. సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలపై వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను అరికట్టొచ్చని తెలిపారు. విధులలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలన్నారు. తమతో పాటు ఇతరుల ప్రాణ భద్రతను దృష్టిలో పెట్టుకొని, వాహనాలు నడపాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ సతీష్, ఎస్సై తోట నాగరాజు, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిదర్శనం..

**– అభివృద్ధికి అంకితమైన మహానేత -- పొంగులేటి శ్రీనన్న**

**– డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**



**పాల్వంచ, మార్చి 31(మనం న్యూస్):** రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారం.. రాజకీయ ప్రేరేపితమైనవని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. మంత్రి పొంగులేటిపై బీఆర్ఎస్ నాయకుల ఆరోపణల నేపథ్యంలో కొత్వాల మాట్లాడుతూ..పొంగులేటి శ్రీనన్న నిజాయితీకి నిదర్శనమన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న మహానేత పొంగులేటి అని అన్నారు. రెవెన్యూ శాఖలో మంత్రి చేపట్టిన సంస్కరణలు, భూసంబంధిత సమస్యల పరిష్కారంలో చూపుతున్న చొరవ ప్రశంసనీయం అన్నారు. గ్రామ స్థాయిలో భూ వివాదాల పరిష్కారం నుంచి భూ రికార్డుల శుద్ధి వరకు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రజాహిత కార్యక్రమాలే కొందరికి అసహనంగా మారి, తప్పుడు ఆరోపణలకు దారితీస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజల్లో గందరగోళం సృష్టించడమే ఈ ఆరోపణల అసలు ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ఎప్పటిలాగే అభివృద్ధిని అడ్డుకోవడానికే ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రజలు చాలా అవగాహనతో ఉన్నారని పేర్కొన్నారు. ఎవరు నిజం మాట్లాడుతున్నారు.. ఎవరు అసత్య ప్రచారం చేస్తున్నారనేది ప్రజలకు బాగా తెలుసని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారని కొత్వాల పేర్కొన్నారు. రాజకీయ మనుగడ కోసమే హరీష్ రావు మరియు బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి దుష్ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు. అయినప్పటికీ, ఈ ఆరోపణలు మంత్రి పొంగులేటి అంకితభావాన్ని, ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఏమాత్రం దెబ్బతీయలేవని కొత్వాల స్పష్టం చేశారు.

# నేటి నుండి అంగన్వాడీల్లో ఒంటిపూట బడులు..

**– తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం**

**పాల్వంచ, మార్చి 31(మనం న్యూస్):** సాధారణ పాఠశాలల తరహాలోనే అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఒంటిపూట బడి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎండల తీవ్రత దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాల సమయాలను మారుస్తూ..మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. సాధారణ పాఠశాలల తరహాలోనే అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ఒంటిపూట బడి అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎండల తీవ్రత దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాల సమయాలను కూడా మారుస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ నుండి మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిర్ణయంతో వేలాది మంది చిన్నారులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం లభించనుంది. చిన్నారుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అంగన్వాడీలకు ఏప్రిల్ 1నుండి ఏప్రిల్ 30 వరకు ఒంటిపూట బడులు నిర్వహించేలా సర్క్యులర్లో పేర్కొంది. ఆ తర్వాత మే 1నుండి 30 తేదీ వరకు ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించింది. అంగన్వాడీ చరిత్రలోనే గత ఏడాది నుంచి ఒంటిపూట బడులు, వేసవి సెలవులు ఇస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే విధానాన్ని కొనసాగిస్తూ.. ప్రభుత్వం నిర్ణయించుకుంది. సమయాలు మారినప్పటికీ.. లబ్ధిదారులకు అందాల్సిన పోషకాహారం విషయంలో మాత్రం ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ఏర్పాట్లు చేసింది. టేక్ హోం రేషన్ ద్వారా లబ్ధిదారులకు పౌష్టికాహార పంపిణీ కొనసాగనుంది. నిర్వాహకులు ప్రభుత్వ ఆదేశాల మేరకు అందుబాటులో ఉండాలని సూచించింది.

**ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం : సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డ రవి**

అంగన్వాడి కేంద్రాలకు సెలవులు ప్రకటించడాన్ని సిఐటియు స్వాగతించింది. ఏప్రిల్ లో వంటి పూట బడులు, మే లో టీచర్లు, ఆయాలకు సెలవుల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం కొంత ఊరట నిచ్చే అంశమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి పేర్కొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# పాల్వంచ

పాల్వంచ సిటీ - పాల్వంచ మండలం

# మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

**– బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ తాండ్ర**

**– బీఎస్పీ జిల్లా అధ్యక్షునిగా నియామక పత్రం అందుకున్న కోళ్లపూడి**



**పాల్వంచ, మార్చి 31(మనం న్యూస్):** మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. బెహన్ కుమారి మాయావతి మార్గదర్శకత్వంలో పార్టీ పురోభివృద్ధికి పాటుపడాలని బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పి) ఖమ్మం జోనల్ ఇంచార్జ్ తాండ్ర వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ చేతుల మీదుగా కోళ్లపూడి ప్రవీణ్ జిల్లా అధ్యక్షునిగా నియామక పత్రం పొందారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భద్రాద్రి జిల్లాలో పార్టీ విస్తరణకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు ఆకాష్ ఆనంద్, అత్తర్ సింగ్ రావు, సురేష్ ఆర్య ఆశీస్సులతో పార్టీలో చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. చీఫ్ జోనల్ కోఆర్డినేటర్ దాగిళ్ళ దయానంద సమక్షంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న కోళ్లపూడి ప్రవీణ్ కు అభినందనలు తెలిపారు.

# మెనూ ఖచ్చితంగా పాటించాలి

**– జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్స్**

**– కొమ్ముగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శన**

**– మెనూ అమలుపై అసంతృప్తి**

**– ఫేస్ లెవెల్ సర్వే పరీక్షల పరిశీలన**



**పాల్వంచ, మార్చి 31 (మనం న్యూస్):** మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్స్ ఎస్ కె సైదులు, ఏ నాగ రాజశేఖర్ లు అన్నారు. పట్టణం పరిధి కొమ్ముగూడెం ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్స్ సందర్శించారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎస్ సర్వే పరీక్షలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలును పరిశీలించారు. మెనూ పాటించక పోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ పక్కదారి పట్టదని పేర్కొన్నారు. అన్ని పాఠశాలలలో మెనూ ప్రకారమే నాణ్యత కల్గిన మధ్యాహ్న భోజనం పిల్లలకు అందేలా ప్రధానోపాధ్యాయులు నిరంతరం పరిశీలన చేయాలని సూచించారు. తరగతి గదిలో పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎమ్ శ్రీరామ్ మూర్తి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎఫ్ ఎల్ ఎస్ సర్వే వాలంటీర్స్ పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం...




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## విద్యతోపాటు విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్ ఎంతో అవసరం : ప్రిన్సిపల్ పద్మ

**– కళాశాలలో మెరిట్ సర్టిఫికెట్ల ప్రదానం**

**పాల్వంచ, మార్చి 31(మనం న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల పాల్వంచ విద్యార్థులు టిఎస్ కే సి ద్వారా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐటీసీ ఎకోసిస్టమ్ ప్రోగ్రామ్‌లో భాగంగా సాఫ్ట్ స్కిల్స్ కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కోర్సు ద్వారా విద్యార్థులు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, సమయ నిర్వహణ, టీమ్ వర్క్ వంటి కీలక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు. ఈ శిక్షణ వారి భవిష్యత్ ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరచడంలో సహాయపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫసర్ పి పద్మ పేర్కొన్నారు. కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్, ఐటీసీ ఎకోసిస్టమ్ ప్రతినిధులు క్లస్టర్ ఆఫీసర్



ఎన్ నరేష్, ట్రైనర్ నరసింహారావుకు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో టీఎస్ కేసి కో-ఆర్డినేటర్ డాక్టర్ నియాజ్ పర్వీన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె మాధవి, టీఎస్ కేసి మెంటర్ శరణ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొంగులేటి శ్రీనన్న కు ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి తట్టుకోలేకే అసత్య ఆరోపణలు

**– బత్తుల శివ నాగరాజు**



**దమ్మపేట, మర్చి 31:(మనం ప్రతినిధి ) :** శదమ్మపేట మండలం మొద్దులగూడెం, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పెరుగుతున్న ప్రజాదారణ చూసి తట్టుకోలేకనే బిఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు వార్డు సభ్యుడు శివనాగరాజు పేర్కొన్నారు. అసెంబ్లీలో తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని బిఆర్ఎస్ శాసనసభ్యుడు హరీష్ రావు పై విమర్శలు చేశారు . పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కి రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ప్రజాధారణ చూసి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. రాజకీయాల్లో రాకముందే వ్యాపార రంగంలో ఒక్కొక్క మెట్టు ఎదిగి తనదైన శైలిలో ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారని అలాంటి నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయడం వల్ల బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో మరింత చులకన అవుతారని పేర్కొన్నారు.

## నానమ్మ చారిటబుల్ ట్రస్ట్ చలివేంద్రం ఏర్పాటు






**లక్ష్మీదేవిపల్లి మార్చి 31(మనం న్యూస్):** వేసవిలో మండుతున్న ఎండల కారణంగా లక్ష్మీదేవిపల్లి మిని బస్టాండ్ సమీపంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు నానమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొల్లపూడి వేంకంట సుబ్బమ్మ సూరపనేని కృష్ణ కిషోర్ దేవభక్తుని రవీంద్రబాబుల జ్ఞాపకార్థం మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ట్రస్ట్ చైర్మన్ గొల్లపూడి ప్రకాశరావు ఆయన కుమారులు గొల్లపూడి జగదీష్ చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు తాగునీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా రోడ్ల పై ప్రయాణించే సామాన్య ప్రజల దాహాన్ని తీర్చాలనే సంకల్పంతో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి నగర్ సర్పంచ్ లైలా, లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ తాటి అనిత, సంజయ్ నగర్ సర్పంచ్ బాలకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్, పూణెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నాయమూర్తి ని కలిసిన దమ్మపేట బార్ అసోసియేషన్





**దమ్మపేట, మార్చి 31: (మనం న్యూస్)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్,ను దమ్మపేట, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ వంగ్ళా ంగం మర్యాదపూర్వకంగా కలిశారు. దమ్మపేట, జూనియర్ సివిల్ జడ్జి కోర్టుబార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దమ్మపేట కోర్టుకు కావలసిన సిబ్బంది సమస్యల గురించి ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళిమోహన్, ఉపాధ్యక్షులు ముప్పిడి శ్యామ్ సుధాకర్,ప్రధాన కార్యదర్శి లక్కినేని నరేంద్రబాబు,కార్యదర్శి తుమ్మ రాంబాబు ,కోశాధికారి తామ బాలరాజు, న్యాయవాదులు కాలం సంధ్యారాణి, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, షేక్ దర్గా వలి, నల్లపు ఉదయ్ కుమార్ ,గద్దల అప్పారావు ,తదితరులు ఉన్నారు.

## ‘అంకెల గారడీ’ – బడ్జెట్ ఉత్త మాయాజాలం

- రూల్స్ విరుద్ధంగా బడ్జెట్ సమావేశం..: !”హడావుడి వెనుక ఆంతర్యమేమిటి?
- పారిశుధ్య కార్మికులకు కార్పొరేషన్ జీతాలు అమలు చేయాలి
- సిపిఎం కొత్తగూడెం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు



**కొత్తగూడెం టౌన్ మార్చి 31 (మనం న్యూస్)** కొత్తగూడెం కార్పొరేషన్ బడ్జెట్ ప్రజలు ఆకాంక్షలు తీర్చే విధంగా లేదనీ సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అన్నారు. ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. బడ్జెట్ కేవలం కాగితాలకే పరిమితమైందని, కార్యరూపం దాల్చే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. నగర అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.107 కోట్ల నిధులు మాత్రమే వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, రూ.140 కోట్లతో బడ్జెట్ రూపొందించడం ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యగా పేర్కొన్నారు. ఈ అదనపు నిధులు ఎలా సమకూరుతాయనే విషయంలో స్పష్టత లేకపోవడం బడ్జెట్లో ప్రధాన లోపమని అభిప్రాయపడ్డారు. కార్పొరేషన్కు ప్రస్తుతం స్వంత ఆదాయం కేవలం రూ.33 కోట్లే ఉండగా, ఆదాయ వనరులను పెంచే దిశగా సరైన ప్రణాళిక లేకుండా ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడటం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఆదాయ వనరులు చూపించకుండా ఖర్చు ఎలా పెడతారో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోతులు, కుక్కల సమస్యల పరిష్కారానికి ఎలాంటి ప్రణాళిక లేకపోవడం, కనీసం ఈ అంశాన్ని సమావేశంలో చేర్చకపోవడం పాలకవర్గం నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని విమర్శించారు. బడ్జెట్ రూపకల్పనలో పారదర్శకత లేకపోవడం, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకోకపోవడం పెద్ద లోపమని అభిప్రాయపడ్డారు. బడ్జెట్ సమావేశం నిర్వహించిన విధానంపైనా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనల ప్రకారం వరుసగా మూడు వర్కింగ్ రోజుల్లో మాత్రమే బడ్జెట్ సమావేశం జరగాల్సి ఉంటుందని తెలిపారు. ఒక రోజు ఆదివారం కాగా, సోమవారం మాత్రమే వర్కింగ్ డే, మంగళవారం మహవీర్ జయంతి సందర్భంగా ఆప్షనల్ హాలిడే ఉండగా సమావేశం నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్ ప్రాంతాల్లో మొత్తం 341 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. అందరికీ ఒకే రకమైన జీతాలు ఇవ్వట్లేదని,అందరూ ఒకే విధమైన పని చేస్తున్నప్పుడు వేతనాల్లో ఈ వ్యత్యాసం ఎందుకని నిలదీశారు. ఈ అసమానత వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటో అధికారులే వివరించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో అంకెల గారడీ చేయకుండా, నిజమైన ప్రణాళికలతో ముందుకు రావాలని సూచించారు. నగర అభివృద్ధి కోసం సరైన దిశలో చర్యలు తీసుకోకపోతే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్ను పునర్విమర్శించి, లోపాలను సరిదిద్దాలని కోరారు.

# విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించాలి.

## ప్రశ్నించే తత్వాన్ని, పరిశోదించే తత్వాన్ని అలవర్చుకోవాలి: పివైఎల్

**ఇల్లందు, మార్చి 31 (మనం న్యూస్) :** భగత్ సింగ్, రాజాగురు, సుఖదేవ్ ల 95 వర్ధంతి సందర్భంగా ,పి వై ఎల్, ఆధ్వర్యంలో కొమరారం హై స్కూల్ లో క్విజ్ పోటీలు నిర్వహణ - విజేతలకు బహుమతుల ప్రధానోత్సవా కార్యక్రమం లో ,పి వై ఎల్, రాష్ట్ర అధ్యక్షుడు ‍ మోకాళ్ళ రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు వాంకుడోతూ మోతిలాల్.షాహీద్ భగత్ సింగ్,రాజా గురు ,సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి మార్చి 30 వరకు నిర్వహించాలని ప్రగతిశీల యువజన ,పి వై ఎల్, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా పి వై ఎల్, కొమరారం గ్రామ కమిటీ ఆధ్వర్యం లో కొమరారం హై స్కూల్ విద్యార్థుల కు క్విజ్ పోటీ లు నిర్వహించడం జరిగింది. పి వై ఎల్, ఇల్లందు మండల కమిటీ సభ్యుడు కామ్రేడ్ బానోత్ మాలు, అధ్యక్షతన జరిగిన కార్యక్రమం ,పి వై ఎల్, రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోకాళ్ళ రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ వాంకుడోతూ మోతిలాల్, పాల్గొని మాట్లాడుతూవిద్య తో సమాజం మార్పు చెందుతుంది అని, విద్యార్థుల కు క్రమశిక్షణ, దేశభక్తి అవసరం అని, విద్యార్థి దశ నుండి విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, పరిశోధించే జ్ఞానాన్ని,ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని ,విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, అంబేద్కర్, అబ్దుల్ కలం, మహాత్మా గాంధీ లాంటి మేధావులు, పేదరికం నుండి, ప్రభుత్వ కళాశాల నుండి మట్టిలో మాణిక్యం లాగా బయటకు వచ్చారాని,స్వాతంత్ర పోరాటం లో భగత్ సింగ్, రాజాగురు, సుఖదేవ్ లాంటి విప్లవవీరులు ఎంతో త్యాగం చేసారని,వారు కలలు కన్నా స్వరాజ్యశీ నేటి పాలకులు అనుసరిస్తున్న విధానాల కారణం గా ఆ త్యాగాలు వృధా అవుతున్నాయి అని ,సమాజశీ కార్పొరేట్, ప్రైవేట్ విద్యా మోజులో పడిందని,దీనికి ప్రభుత్వం నిర్లక్ష్యం, విద్యా పట్ల అనుసరిస్తున్న విధానలే కారణం అని,ధనవంతుల కు ఒక విద్యా, పేదవాడికి ఒక విద్య అమలు చేస్తుందని, అందువలన కార్పొరేట్ ప్రైవేట్ విద్యార్థుల తో, ప్రభుత్వ పాఠశాలలో పోటీ పడలేకపోతున్నారని, దేశం మొత్తం ఒకే శాస్రియ విద్యా విధానం అమలు చేయాలనీ,కానీ కేంద్ర ప్రభుత్వం ముడత్వం , ఆశాస్రియవిద్యా విధానం అమలు చేస్తుందని ,విద్యా కాషాయికరణ



ప్రయత్నం చేస్తుందని, దీనిలో భాగంగా నూతన విద్యా విధానం 2020 ని అమలు చేయాలనీ ప్రయత్నం చేస్తుందని,విద్యార్థులు సమాజం లో మార్పులు గమనిస్తుండాలని, విద్యార్థులు సినిమా, సీరియల్, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని, సినిమా ప్రభావం విద్యార్థుల పైన చెడు సంస్కృతి, చెడు ప్రభావానికి ఎక్కువగాగురిఅవుతున్నారని,ప్రభుత్వం విద్యారంగానికి 30 % నిధులని కేటాయించాలని కొఠారి కమిషన్ చెప్పిన కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, దీని వలన విద్యా వ్యవస్థ లో సరైన సౌకర్యాలు లేవని,కొన్ని పాఠశాల లో టాయిలెట్స్ , లైబ్రరీ, ల్యాబ్ లేవని,దీని ద్వారా పేద విద్యార్థుల కు నాణ్యమైన విద్యా అందటం లేదని,మోకాలే విద్యా వ్యవస్థ లో లోపాలు ఉన్నాయి అని,వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని,వెంటనే ప్రభుత్వశీ వెంటనే విద్యా రంగాలలో ఖాళీగా ఉన్న వాటిని వెంటనే భర్తీ చేయాలనీ, విద్యార్థులు విద్యా రంగ సమస్యల పై భగత్సింగ్, రాజాగురు, సుఖదేవ్ స్పూర్తితో పోరాడాలని అన్నారు. అనంతరం క్విజ్ పోటీ లో గెలిచినా విద్యార్థులకు ఉపయోగపడే డిక్షనరీ లు, జి కే, స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్,ని,పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పి వై ఎల్, నాయకులు ,న్యూడెమోక్రసీ నాయకులు బహుమతి లు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అరుణోదయ కళాకారుడు కామ్రేడ్ తేజవత్ శంకర్ పాడిన పాట అందరిని ఆలోచింపచేసి,ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ కొమరారం గ్రామ కార్యదర్శి మూడు మాలు, బోయి తాండ మాజీ సర్పంచ్ బానోత్ సంతు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది భూమాఫియా ప్రభుత్వం...!

- కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీలు కాదు,
- ఆరు కబ్జాలు, 420 మోసాల ప్రజామోస పాలన..!!
- కేటీఆర్, హరీష్‌రావు చేసిన ఛాలెంజ్ కీ సింగిల్ జడ్జి విచారణకు సిద్ధమా...!!
- కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ నేతల సూటిప్రశ్న..!



**ఇల్లందు, మార్చి 31 (మనం న్యూస్)** :ఇల్లందు బిఆర్ఎస్ కార్యాలయం లో మంగళవారం భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక సమావేశానికి బి ఆర్ ఎస్, పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, జిల్లా నాయకులుసిలివేరి సత్యనారాయ్ఁణ, మాట్లాడుతూ... భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, పై ఇల్లందు కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడాన్ని తీవ్ర స్థాయిలో ఖండించారు.ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్, ని వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్, ని మాజీ మంత్రివర్యుల హరీష్ రావు, ని విమర్శించే అర్హత ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదు, అని వారిని విమర్శించేముందు ఒక్కసారి మీ స్థాయిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఘాటుగా విమర్శించారు. ఇల్లందు పట్టణ "కాంగ్రెస్" నాయకులకు తెలియని ముఖ్య విషయం ఏంటి అంటే పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రంలో "బి ఆర్ ఎస్" ప్రభుత్వ హయాంలో నాయకుల పనితీరు మాట విధానం ఏ విధంగా ఉంది కొత్తగా అధికారంలోకి వచ్చిన మీ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట విధానం ఏ విధంగా ఉంది అనేది ప్రజలు గమనిస్తున్నారని.. నోటికి వచ్చినట్టుగా అడ్డగోలుగా మాట్లాడుతూ తెలంగాణా ప్రధాత కెసిఆర్,నిదుర్భాషాలాడుతున్నది మీరు అయినా కానీ మా కార్యకర్తలు పంటి బిగువున కోపం బిగబట్టి ఓపికగా చూస్తున్నారు, ప్రజా పాలన అని చెప్పుకుంటూ మాటలతోనే బురిడీ కొట్టించే పరిపాలన చేస్తున్నారు తప్ప ఎక్కడ కూడా ప్రజలకు ఉపయోగకరమైన పని కానీ ప్రజలు మెచ్చే విధమైన భాష కానీ మాట్లాడిన దాఖలాలు లేవు. ఎక్కడ చూసినా ఏ వేదిక చూసిన బెదిరింపులు, తొండల పంచాంగం తప్ప చేస్తున్న -చేసిన అభివృద్ధి మీద ఎక్కడా కూడా మాట్లాడేది కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే పని కాదు.. అని ఆ విషయాన్ని మీరు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని హితవు పలికారు. మీరు మాట్లాడుతూ రాఘవ కన్స్ట్రక్షన్ గొప్ప గొప్ప ప్రాజెక్టులు నిర్మించింది అని నిన్న ప్రెస్ మీట్ లో చెప్పారు ఈరోజు మేము మిమ్మల్ని సూటిగా ప్రశ్నించేది ఒకటే రాఘవ కన్స్ట్రక్షన్ నిర్మించిన, కట్టిన, తెచ్చిన గొప్ప ప్రాజెక్టు ఏమిటి.. అది ఎక్కడ ఉంది ఇప్పటికైనా ఆ ప్రాజెక్టు ముసుగును తొలగించి ప్రజలకు చూపించగలరా.. అని ప్రశ్నించారు. ఇంతకాలం ఓపికగా ఎందుకు ఉన్నమంటే.. ప్రజలు మోసపోయి పిచ్చోడి చేతిలో రాష్ట్రాన్ని పెట్టారు గొడవలు చేస్తే రాష్ట్రంలో ఆశాంతి.. గొడవలు అయ్యి పదేళ్లు కాపాడుకున్న రాష్ట్రం తిరోగమనం పడుతుందేమో అని ఓపిక పడుతున్నాం తప్ప మీకు భయపడి కాదు అనేది మీరు గమనించాలనికోరుతున్నాము.రోడ్లమీద మమ్మల్ని తిరగనియ్యం అని అంటున్నారు.. ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన అనుక్షణం పోరాడుతున్న మాకు ప్రజలలో మద్దతు ఏ విధంగా ఉంది.. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మీరు ఈరోజు ధైర్యంగా ప్రజలలోకి రాలేకపోతున్నారు. ఆ విషయాన్ని మీరు గ్రహించుకోండి...అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నాయకులు చెప్పినట్టుగా ఒకవేళ పొంగిలేటి ఎటువంటి అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడకపోతే మాజీ మంత్రి హరీష్ రావు, డిమాండ్ చేసినట్టుగా సిట్టింగ్ జడ్జితో కమిటీవేయించి నిరూపించుకోవఘుచ్చు కదా.. అలా మా నాయకులు విసిరిన ఛాలెంజ్ ని స్వీకరించకుండా ఆ ఛాలెంజ్ ఇప్పటివరకు ఎందుకు బదులు చెప్పలేదు.. అని ప్రశ్నించారు. ఏ తప్పు చేయకపోతే విచారణ సిద్ధం అని ఇప్పటివరకు ఎందుకు ప్రకటించలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. .ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర్ బావ్ సింగ్ నాయక్,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, 6 వార్డు మాజీ కౌన్సిలర్ తోట లలిత శారద, :టీబీజీకేఎస్: ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్, ఇల్లందు పట్టణ యువజన నాయకులుడ సోషల్ మీడియా విభాగం నాయకులు గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ,కాసాని హరిప్రసాద్ యాదవ్, ఎస్.కె చాంద్ పాషా, మీర్జా బేగ్ పాల్గొన్నారు.

మనం
మనం కోసం అక్షర యజ్ఞం..



# ఇల్లందు

ఇల్లందు మున్సిపాలిటీ - ఇల్లందు మండలం - టేకులపల్లి - కామేపల్లి

# ఏప్రిల్ 1 బ్లాక్ డేను జయప్రదం చేయండి

## - అఖిలపక్ష నేతలు



**ఇల్లందు, మార్చి 31 (మనం న్యూస్) :** ఇల్లెందుఐఎఫ్టియుకార్యాలయంలోమంగళవారం ,ఐఎఫ్టియు,జిల్లాసహాయకార్యదర్శిఎం.డి.రాసుద్దీన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, ,సిఐటియు, జిల్లా,సహాయకార్యదర్శి ఎస్.ఏ.నబి, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రాంసింగ్ పాల్గొని మాట్లాడుతూ .కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల 1న కార్మిక సంఘాలు తలపెట్టిన బ్లాక్ డేను కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని. కేంద్ర ప్రభుత్వం 29కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల మెడకు ఉరితాళ్ళు బిగిస్తుందనివిమర్శించారు..లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని కార్మిక ఘర్షకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టిసి ఉచిత బస్సు అవకాశాన్ని వినియోగించుకున్న మహిళా మణులందరికి శుభాకాంక్షలు తెలిపిన ఎం ఎల్ ఏ, కోరం కనకయ్య.

## - ఉచిత బస్సు పథకం ద్వారా ఆర్టిసి ఖాతాలోకి పది వేల కోట్లు హర్షం వ్యక్తం చేసిన ఆర్టీసీ యాజమాన్యం



**ఇల్లందు, మార్చి 31 (మనం న్యూస్) :** ఇల్లందు ఆర్టీసీ బస్టాండ్ లో మంగళవారం యాజమాన్యం ఆధ్వర్యంలో ఆర్టీసీ కొత్తగూడెం డిఎం ఇల్లందు డిపో మేనేజర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం, ఈ సమావేశానికి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి, పథకం ద్వారా మహిళలు ఉచిత బస్సు ప్రయాణ అవకాశాన్ని వినియోగించుకొని తెలంగాణ ఆర్టిసి, సంస్థ కు ఆర్ధికంగా పెద్ద ఎత్తున సహకరించినందుకు ఆర్టిసి, యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ మహిళలకు శుభాకాంక్షలు తెలపటంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అందులో ముఖ్యంగా ఆర్టీసీ బస్సు మహిళలకు అత్యంత సౌకర్యవంతంగా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మునిసిపల్ ఛైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండ్యాల రాజు, కౌన్సిలర్స్ సైదామియా, అజ్మీరా వంశీ చిల్లా విజయ భారతి, శ్రీనివాస్ రాధ, కమల్ కోరి, గోపగాని రాజు గౌడ్, రేఖ స్వరూప, రవి శంకర్, గందే పద్మ సదానందం, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి, ఈశ్వర్, రంప రమ్య జాన్సన్, నీరుడు ఉపేంద్ర, సోని బాయ్ కోరి, ఉల్లింగ విజయలక్ష్మి, సతీష్, మొహమ్మద్ జాఫర్, నీలాపు రమేష్, కొర్లపాటి కిరణ్ కుమార్, చెనిగరపు శృతి రమేష్, ఆర్టీసీ డిపో సిబ్బంది ఆర్టీసీ బస్టాండ్ ఎంక్వయిరీ తదితర సిబ్బంది పాల్గొన్నారు.పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ సీనియర్ నాయకులు మడుగు సాంబ మూర్తి బోళ్ల సూర్యం కోరం సురేందర్ తదితరులు పాల్గొన్నారు

# మనం



మనం కోసం అక్షర యజ్ఞం..

# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం

## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు చిన్న అరుణాచలం ఆలయం నుండి ఆర్థిక సహాయం

**దుమ్ముగూడెం మార్చి 31 (మనం న్యూస్):** దుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామపంచాయతీకి లింగాపురానికి చెందిన కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న మడకం లక్ష్మి కి సహాయం అందించడానికి దాతలు ఒక్కొక్కరుగా ముందుకు వస్తున్నారు. దయాలసిస్ చేసుకోవడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న మడకం లక్ష్మి పరిస్థితిని పత్రికల ద్వారా తెలుసుకున్న సర్పాపురం శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం చిన్న అరుణాచల ఆలయ వ్యవస్థాపకులు శివ నాగ స్వామి 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు ఆ కుటుంబానికి 25 కేజీలకు బియ్యాన్ని అందజేశారు ఈ సహాయాన్ని ట్రస్ట్ సభ్యులు శ్రీ మోహనా చారి ఆలయ నిర్వహణ సభ్యుడు మహేష్ లు లక్ష్మీ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఏ ఆపద వచ్చిన చిన్న అరుణాచల ఆలయాన్ని సంప్రదించమని లక్ష్మీ కుటుంబానికి తెలిపారు.



## భవిత కేంద్రాల, దివ్యాంగ పిల్లల టాయిలెట్స్ నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేయాలి..

**– జిల్లా విద్యా శాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు.**

**భద్రాచలం ,మార్చి 31 (మనం న్యూస్):** భద్రాచలం మండలంలో జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న దివ్యాంగ విద్యార్థుల టాయిలెట్స్ ను జిల్లా విద్యా శాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు పరిశీలించారు. అదే ఆవరణలో ఉన్న భవిత కేంద్రాన్ని సందర్శించి, అక్కడ పూర్తి అయిన మరమ్మత్తు పనులను కూడా పరిశీలించారు. సి డబ్ల్యు ఎస్ ఎన్ టాయిలెట్ల నిర్మాణం ను త్వరగా పూర్తి చేసి, దివ్యాంగ పిల్లలకు వినియోగం లోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంలో ఏ.నాగరాజు శేఖర్, మండల విద్యాధికారి రమ,స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు పద్మావతి పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుంజా ధర్మా, పొడియం బాలరాజు నియామకం

**భద్రాచలం ,మార్చి 31 ( మనం న్యూస్ ):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గాన్ని బలోపేతం చేసే క్రమంలో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కుంజా ధర్మా, పొడియం బాలరాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ, తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుకి, రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ,జిల్లా నాయకులకు, పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.





# మహాలక్ష్మి పథకం విజయోత్సవం

**– భద్రాచలం డిపోలో అభినందన కార్యక్రమం**

**భద్రాచలం, మార్చి 31 (మనం న్యూస్):** టీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో అమలులో ఉన్న మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా మంగళవారం నాడు భద్రాచలం డిపోలో అభినందన కార్యక్రమం నిర్వహించబడింది.

రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదవగా, మహిళలు దాదాపు 10,000 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి . ఈ నేపథ్యంలో పథకం విజయాన్ని పురస్కరించుకొని కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమం భద్రాచలం డిపో మేనేజర్ పి జంగయ్య అధ్యక్షతన నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , త్రిగుణ ఏపిఎం, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని, మహిళల స్వేచ్ఛాయుత ప్రయాణానికి ఇది ముఖ్య ఆధారంగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, ఈ పథకం ద్వారా మహిళల సామాజిక మరియు ఆర్థిక సాధికారతకు తోడ్పాటు అందుతున్నదని తెలిపారు.



ఈ సందర్భంగా ఆర్టీసీ బస్సులను ప్రతిరోజూ వినియోగిస్తున్న మహిళా ప్రయాణికులలో ఆశాలత, మణి, బత్తుల పద్మ, సంధ్య, శిరీష ఐదుగురిని గుర్తించి వారికి శాలువాలతో సన్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో భద్రాచలం డిపో నుండి ఏ ఎమ్ ఎఫ్, శ్రీనివాస్,సిఐ విజయశ్రీ,అల్లం నాగేశ్వరావు, వీర వెంకన్న, ప్రసాద్, సిబ్బంది ,మహిళా ప్రయాణికులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

**– మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత : సర్పంచ్ వాగే ఖాదర్ బాబు**

**దుమ్ముగూడెం మార్చి 31 (మనం న్యూస్):** పర్ణశాల గ్రామపంచాయతీలో 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి గాను 18 లక్షల రూపాయల విలువతో చేపట్టే రెండు సిసి రోడ్డు నిర్మాణ పనులకు గ్రామపంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు మంగళవారం ప్రారంభించారు. సీతానగరం తెల్లం వారి గుంపులో పది లక్షల రూపాయల అంచనా వ్యాయం చేపట్టే పెద్ద బండి రేవు మంగళ గూడెం గుంపు లో 8 లక్షల రూపాయల అంచనా వ్యయం నిర్మించనున్న సిసి రోడ్డు పనులను గ్రామపంచాయతీ వార్డు సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాగే. ఖాదర్ బాబు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులైన త్రాగునీరు, రహదారులను ప్రథమ ప్రాధాన్యతతో అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ ప్రజలు గ్రామాలలో సమస్యలను నేరుగా తన దృష్టికి గాని, ఆయా వార్డు సభ్యుల ద్వారా గాని తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని అన్నారు. గ్రామపంచాయతీ పరిధి గ్రామాలలో త్రాగునీరు, రోడ్లు విద్యుత్తు వంటి సమస్యలను ఇప్పటికే గుర్తించామని ప్రాధాన్యత క్రమంలో వాటిని పరిష్కరిస్తామని అన్నారు. గ్రామపంచాయతీ ప్రజలు గ్రామపంచాయతీ గ్రామ



సభలలో బాధ్యతగా పాల్గొని గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించడంతోపాటు గ్రామపంచాయతీ నిర్వహణకు సంబంధించి విలువైన నిర్మాణాత్మక సూచనలు సలహాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాగే శ్రీధర్, మాజీ సర్పంచ్ కొమరం దామోదర్ రావు వార్డు సభ్యులు సిహెచ్ మిత్ర, సవలం భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్ల నరేష్, బిఆర్ఎస్ నాయకులు గోసంగి కిరణ్ అప్పన సుధాకర్, గ్రామ పెద్దలు తెల్లం. శ్రీనివాసరావు, తుష్టి. కామరాజు తెల్లం సత్తెమ్మ, తెల్లం బుల్లెమ్మ, తుష్టి విజయలక్ష్మి, తెల్ల లక్ష్మి, చంటి సాయి పండు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పర్యావరణ ప్రేమికులు గోళ్ళ భూపతి రావు, చంద్రశేఖర్‌లను సన్మానించిన పాకాల దుర్గాప్రసాద్

**భద్రాచలం ,మార్చి 31 (మనం న్యూస్ ):** పర్యావరణ ప్రేమికులు అయిన డా. గోళ్ల భూపతి రావు మరియు జె. వి. స్ చంద్రశేఖర్ లను వారు చేస్తున్న పర్యావరణ హితమైన కార్యక్రమాలు మొక్కలపెంపకం,వాటిరక్షణ, ప్లాస్టిక్ నివారణ,నీటి నిల్వలు అటవీశాఖలో అవేర్నెస్ ప్రసంగాలు,వివిధ సేవా కార్యక్రమములకు గాను డా. గోళ్ల భూపతి రావు,జె. వి. స్ చంద్ర శేఖర్ లను శాలువాతో సత్కరించి అభినందించడ మయినది.. ఈ సందర్భంగా సేవా తత్పరులు అయిన పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వీరిద్దరూ పర్యావరణ కార్యక్రమాలు నిర్వహించడంలో మేటి ఘనులని, రాష్ట్ర వ్యాప్తంగా వీరు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, నిస్వార్థంగా పదవి విరమణ తదుపరి ఇద్దరు ఒకే బాట లో పయనిస్తూ అందరికీ ఆదర్శం గా నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అన్నారు.నేను ఘంటా పదంగా చెపుతున్నాను. ఒకరకంగా చెప్పాలంటే వీరిద్దరికీ చేసే ఈ సన్మానం చాలా చిన్నది ,భవిష్యత్ లో వీరు ఇంకా ఎన్నో సేవ కార్య క్రమాలు పర్యావరణ హితమైన పనులు భద్రాద్రి లో నిర్వహించి ప్రజల మన్నలు పొందాలని నా అభిలాష. ఈ సందర్భంగా వీరిద్దరూ మాట్లాడుతూ పర్యావరణ లో మా ప్రయాణాన్ని ఇదేవిధం గా



కొనసాగిస్తామని, నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరికి ఆదర్శంగా ఉంటామని, పేదవారిని ఎల్లపుడు ఆదుకుంటామని తెలియచేశారు . ఈ కార్యక్రమం లో పాకాల లక్ష్మీ కూడా పాల్గొన్నారు.

# కారడవిలో కార్ల ప్రయాణం

- దండకారణ్యం అంతటా రహదారులే
- మెరుగైన విద్యా, వైద్యం, సాంకేతిక పరిజ్ఞానం
- దట్టమైన అడవులలో పరుగులు పెడుతున్న అభివృద్ధి
- కగార్ తో మారిన ఆదివాసీల బ్రతుకులు









**చర్ల, మార్చి 31 (మనం న్యూస్) : ఏడాది క్రితం వరకు దండకారణ్యంకు వెల్లాలంటే కాలిబాటే దిక్కు. ఎంత దూమయినా నడక లేదా సైకిల్ ప్రయాణం ద్వారా చేరుకోవాల్సిందే. నేడు అక్కడి పరిస్దితులు మారాయ. కగార్ ఆపరేషన్ నేపథ్యంలో దండకారణ్యంలో అడుగడుగుకూ పోలీస్ క్యాంప్ లను ఏర్పాటు చేసారు. ప్రదాన గ్రామాలను కలుపుతూ పామేడ్ నుండి తెర్రం, పూసుగుప్ప నుండి ఆవుపల్లి వరకు పక్కా రహదారులను నిర్మించారు. ఈ రహదారులకు అనుభందంగా లోపటి గ్రామాలకు వెల్లేందుకు ఉప రహదారులను నిర్మిస్తున్నారు. ఒక్కప్పుడు సైకిల్, మోటార్ సైకిల్ ప్రయాణమే కష్టంగా ఉండే దండకారణ్యం అడవులలో నేడు రయ్**..రయ్..మంటూ బస్ లు, కార్లు పరుగులు పెడుతున్నాయి.

దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపబడ్డ ఛత్తీస్ఘడ్ దండకారణ్యం నేడు అభివృద్ధి పథంలో ఉరుకులు పరుగులు పెడుతోంది. కేంద్రం, ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాలు ఉండటంతో డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోంది. ఒకప్పుడు మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో అభివృద్ధికి నోచుకోలేదు. నేడు వందల కోట్ల రూపాయలను వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. బిటి రహదారులతో పాటు ప్రతి చిన్న గ్రామానికి రహదారులను వేస్తున్నారు. దీంతో ఆదివాసీల రాకపోకలు సులభతరమయ్యాయి. గతంలో రహదారులు లేక ఆదివాసీలు అవస్దలు పడేవారు. ఎక్కడికి వెల్లాలన్నా కాలి మార్గాన కిలోమీటర్ల కొలది వాగులు వంకలు దాటి ప్రయాణాలను సాగించాల్సి వచ్చేది. నేడు ఆ పరిస్దితులకు కాలం చెల్లింది. వాగులు వంకలపై భారీ ఇనుప వంతెనలను నిర్మిస్తూ రహదారులను వేయడంతో ప్రతి గ్రామానికి కార్లు, బస్ లు తిరుగుతున్నాయి. ప్రదానంగా పామేడ్ – తర్రెం, పూసుగుప్ప – ఆవుపల్లి, చర్ల – బోపాల్ పట్నం మార్గంలో చర్ల మండల కేంద్రం నుండి ప్రతిరోజూ ఏడు బస్ సర్వీస్ లు రాకపోకలు సాగిస్తున్నాయంటే పరిస్దితులలో ఎంత మార్పు వచ్చిందో అర్దం చేసుకోవచ్చు. ఏడాది క్రితం వరకు ఇక్కడి ఆదివాసీలు అనారోగ్యం బారినపడితే జెడ్డీ మోతలు తప్పేవి కాదు. రహదారులు లేకపోవడంతో సకాలంలో వైద్యం అందక అనేక మంది గిరిజనులు మృతి చెందిన ఘటనలు అనేకం ఉండేవి. ప్రస్తుతం రహదారులు ఏర్పడటంతో అనారోగ్య బాదితులు క్షణాలలో సమీపంలోని వైద్యశాలలకు వెల్లి చికిత్స పొంది ప్రాణాలను రక్షించుకుంటుంన్నారు. ఒకప్పుడు సెల్ ఫోన్ ను వింతగా చూసిన ఆదివాసీలు అదే స్మార్ట్ ఫోన్లను చేతిలో పట్టుకొని తిరుగుతున్నారు. ఛత్తీస్ఘడ్ దండకారణ్యంలోని ఏ కుగ్రామానికి వెల్లినా సెల్ ఫోన్ సేవలు అందుతున్నాయి. ప్రతి పోలీస్ బేస్ క్యాంప్ వద్ద జియో లేదా బిఎస్ఎల్ఎన్ టవర్లను ఏర్పాటు చేసారు. దీనికి తోడు ప్రదాన గ్రామాలకు ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించడంతో దండకారణ్యం సాంకేతికంగా ముందుకు దూసుకెలుతోంది. ప్రతి ఆదివాసీ ఇంట టివిలు దర్శనమిస్తున్నారు. ఎవరి చేతిలో చూసినా స్మార్ట్ ఫోన్లు ట్రింగ్ ట్రింగ్ మంటున్నాయి. సెల్ ఫోన్ లో సినిమాలు, వార్తలు, యూట్యూబ్ చూస్తూ సంబరపడుతున్నారు. మరోవైపు కుగ్రామాలకు సైతం విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నారు. రహదారుల పనులతో పాటు విద్యుత్ లైన్లను శరవేగంతో వేస్తున్నారు. చిమ్మచీకట్లు కమ్ముకున్న గ్రామాలు నేడు విద్యుత్ వెలుగులతో జిగేల్ మంటుంన్నాయి. గ్రామ ప్రదాన కూడల్లలో ఐమాక్స్ లైట్లను పోలిన భారీ లైట్లను అమర్చడంతో రాత్రులు పట్టపగలను తలపిస్తోంది. గొంతు తడుపుకునేందుకు గుక్కెడు నీటి కొరకు అల్లాడిన ఇక్కడి జనం నేడు ప్రతి గ్రామానికి సోలార్ లేదా విద్యుత్ ఆదారిత రక్షిత మంచినీటి పదకం ఏర్పాటు చేసి ఇంటింటికి త్రాగునీటిని అందిస్తున్నారు. ఇలా మైదాన ప్రాంతాలకు దీటుగా దండకారణ్య అటవీప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి. కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టి మావోయిజం నిర్మూలనకు నడుంబించిన వేళ ఇక్కడి ఆదివాసీల మనసును మళ్లించేందుకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. అభివృద్ధి రుచిని చూపించి మావోయిస్ట్ లను వారి దరిచేరకుండా చేసేందుకు ముమ్మర ప్రయత్నాలను చేస్తోంది. ఈ వ్యూహం ఫలించినట్లే కనిపిస్తోంది. ఆదివాసీలంతా మావోయిజం వైపు నుండి మెల్లగా దృష్టి మరల్చుకొని అభివృద్ధి వైపు చూసేలా చేయడంలో డబుల్ ఇంజన్ సర్కార్ సఫలీకృతం అయిందనే చెప్పాలి. ఇదే వరవడిని కొనసాగింది అభివృద్ధి తో పాటు సంక్షేమ పథకాలను అందించి ఉపాదిని కల్పిస్తే ఆదివాసీల జీవితాలు మెరుగుపడతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఖరారయిన పశువుల సంత వేలం



**చర్ల, మార్చి 31 (మనం న్యూస్) :** చర్ల మేజర్ పంచాయతీ పశువుల సంత వేలం పాట ఎట్టకేలకు ఖరారయింది. సర్పంచ్ పూజ సామ్రాజ్యం ఆద్వర్యంలో మంగళవారం సంతపాకల సముదాయంలో జరిగిన వేలంలో 17 మంది పోటీ పడగా నక్కా రామకృష్ణ రూ. 25 లక్షల 60 వేలకు దక్కించుకున్నాడు. ఈ నెల 16, 17, 23 తేదీలలో నిర్వహించిన వేలం పాటలో పంచాయతీ కాంప్లెక్స్ దుకాణాలు, జంతువధ శాల, సంత ఆశీలు పాటలు ఖరారు కాగా పశువుల సంత పాటకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు దర పలకకపోవడంతో పంచాయతీ కార్యదర్శి తోకల సురేష్ భద్రాచలం డి ఎల్ పి వో కు నివేదించారు. డి ఎల్ పివో సూచన మేరకు ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున్ రావు, కార్యదర్శి తోకల సురేష్ లు మంగళవారం మద్యాహ్నం 3 గంటలకు వేలం నిర్వహించారు. గతంలో పశువుల సంత వేలం 25 లక్షల 60 వేల వరకు పాడిన అనంతరం పాటదారులు నిలిపివేయడంతో పలు మార్లు వాయిదా పడిన విషయం విదితమే. మంగళవారం నిర్వహించిన వేలంలోనూ అంతకు మించి పాడేందుకు పాటదారులు ముందుకు రాకపోకలు 25 లక్షల 60 వేలనే ఖరారు చేసారు.



# చర్ల

చర్ల మేజర్ పంచాయతీ - చర్ల మండలం

## మూడు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

**- సిఐటియూ ఆద్వర్యంలో ఆశా కార్యకర్తల ర్యాలీ**

**- తహాశీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేత**



**చర్ల, మార్చి 31 (మనం న్యూస్) :** మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. సమస్యలపై సిఐటియూ ఆధ్వర్యంలో మంగళవారం చర్లలోని సిఐటియు కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఎం సుజాత, పి వరలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 25 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నారని గుర్తు చేశారు. అయినప్పటికీ వీరికి ఎటువంటి చట్టబద్ధత సౌకర్యం లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. కనీస వేతన నిర్ణయం చేయకుండా అనేక ఇబ్బందులకు గురుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సమస్యల పరిష్కారం కొరకు 2023 సెప్టెంబర్ నెలలలో 15 రోజులు పాటు ఆశా కార్యకర్తలు నివేదిక సమ్మె చేశారని గుర్తు చేశారు. సమ్మె కాలపు వేతనంతో పాటు మూడు నెలల పెండింగ్ వేతనాన్ని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2022 నుండి 2025 వరకు నాలుగు సంవత్సరాలు లెప్రసీ సర్వే చేసినప్పటికీ వాటికి నేటి వరకు నగదు చెల్లించలేదన్నారు. పల్స్ పోలియో, ఎన్నికల విధులు, విద్యార్థుల పరీక్షలు విధులు చేసినప్పటికీ వాటికి కూడా నగదు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. గతంలో ఇచ్చిన హామీల ప్రకారం 50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ మేరకు వెంటనే జీవోలను విడుదల చేయాలని కోరారు. పిఎఫ్ ఈఎస్ఐ లతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేసారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం, పండుగ రోజులలో సెలవులను మంజూరు చేయాలని కోరారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని, ఇస్తున్న పారితోషికం లో సగం పెన్షన్ గా చెల్లించాలని డిమాండ్ చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న ఆశా కార్యకర్తలను పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండించారు. ఆందోళనకు వెళ్లేందుకు అనుమతులను ఇచ్చిన వెంటనే మళ్ళీ ఆశ వర్కర్లను పోలీస్ స్టేషన్ వద్ద నిర్బందించడం తగదన్నారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు కనీస వేతనం రూ 18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ డిమాండ్ల విషయం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో రైతు సంఘం మండల కార్యదర్శి మచ్చా రామారావు, గిరిజన సంఘం నాయకులు కారం నరేష్, శ్యామల వెంకట్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాత, చంద్రకళ, సబిత, వరలక్ష్మి, రాంబాయి, నిర్మల, సమ్మక్క, పద్మావతి, దేవయాని, ఉషారాణి, చంద్రమ్మ, సుశీల, లక్ష్మీబాయి, రమాదేవి, కమల, తిరుపతమ్మ, పార్వతి, హైమావతి పాల్గొన్నారు.

## ఛత్తీస్ఘడ్‌లో 32 మంది మావోయిస్టుల లొంగుబాటు

**- 3 కోట్ల నగదు, 7.2 కిలోల బంగారం అప్పగింత**



**చర్ల, మార్చి 31 (మనం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులకు విదించిన డెడ్ లైన్ ముగింపు వేల ఛత్తీస్ఘడ్ భారీగా మావోయిస్టులు ఆయుదాలు, నగదు, బంగారంతో లొంగిపోయారు. బీజపూర్ జిల్లాలో 25 మంది మావోయిస్టులు 93 ఆయుదాలతో జిల్లా ఎస్ పి డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారు ఇచ్చిన సమాచారం మేరకు 2.90 కోట్ల నగదయ, 7.2 కేజీల బంగారం డంప్ నుండి భద్రతా బలగాలు స్వాదీనపరుచుకున్నారు. మరోవైపు సుక్మా జిల్లాలో రూ. 8 లక్షల రివార్డు కలిగిన ఇద్దరు మావోయిస్టులు జిల్లా ఎస్ పి గౌరవ్ రాయ్ ఎదుటలొంగిపోయారు. వీరు ఇచ్చిన సమాచారం ఆదారంగా అడవిలో దాచి ఉంచిన రూ. 10 లక్షల నగదుతో పాటు భారీగా ఆయుదాలను స్వాదీన పరుచుకున్నారు. మరోవైపు దంతెవాడ జిల్లాలో ఐదుగురు మావోయిస్టులు 40 ఆదునిక ఆయుదాలు, మందుగుండు సామగ్రితో సహా లొంగిపోయారు. మూడు జిల్లాలలో లొంగిపోయిన మావోయిస్టు లకు ఛత్తీస్ఘడ్ మావోయిస్టు లొంగుబాటు విదానం ప్రకారం నగదు అందచేసారు.

# మనం



# మణుగూరు

మణుగూరు మున్సిపాలిటీ - మణుగూరు మండలం - అశ్వాపురం

## నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణిలో అమలు చేయవద్దు

**– అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ కు వినతి పత్రం అందజేత**



**మణుగూరు, మార్చి 31(మనం న్యూస్):** కార్మిక వర్గానికి నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణిలో అమలు చేయవద్దని కోరుతూ మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాలు ఐ ఎన్ టి యు సి, ఐ ఎఫ్ టి యు, సిఐటియు, హెచ్ఎంఎస్,టీ బీజీకేఎస్, ల ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి సలగల రమేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పోరాడి సాధించుకున్న ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కొరకు నాలుగు లేబర్ కోడ్ లుగా మార్పు చేసి ఏప్రియల్ ఒకటి నుండి దేశవ్యాప్తంగా అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని అమలు చేయాలా వద్దా అనే నిర్ణయం తీసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని కార్మికులు కార్మిక సంఘాలు, అధికారులు, యాజమాన్యం ప్రభుత్వం సమిష్టిగా సింగరేణి సంస్థ పురోగతికి కృషి చేయాల్సిన సమయంలో ఈ నాలుగు లేబర్ కోడ్ లు పారిశ్రామిక వివాదాలకు దారి తీయడమే కాకుండా కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నిబంధనలు ఇందులో ఉన్నాయని ఈ నేపద్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుకు చర్యలు తీసుకోకుండా సింగరేణి యాజమాన్యం కార్మిక సంఘాల అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు వత్సవాయి కృష్ణంరాజు ,సిల్వేరు గట్టయ్య, ఐ ఎఫ్ టి యు నాయకులు యస్ డి నా సర్ పాషా,హెచ్ఎంఎస్ నాయకురాలు కొడిపల్లి శ్రీలత, సిఐటియు నాయకులు మొహమ్మద్ ముజఫర్ ,టీబీజీకేఎస్ నాయకులు నాగేల్లి వెంకట్, బంగారి పవన్ కుమార్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ఆదరణగా మహాలక్ష్మి పథకం




**మణుగూరు, మార్చి 31(మనం న్యూస్):** మణుగూరు సురక్ష బస్టాండ్ ఆవరణలో రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ మహాలక్ష్మి పథకం ద్వారా 10000 కోట్లు ఆదా చేసుకున్నందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన ప్పటీ నుండి ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించు కొని తద్వారా 10000 కోట్లు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్నారు ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతిరోజు బస్సులలో ప్రయాణించే వివిధ వర్గాలకు చెందిన ఐదుగురు మహిళలను బహుమతులతో డిపో మేనేజర్ శ్యాంసుందర్ సత్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ నాగ ప్రసాద్, సమితి సింగారం సర్పంచ్ మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు మెంబర్స్ వివిధ వర్గాలకు చెందిన మహిళ సోదరీమణులు గ్రామ పెద్దలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టు ఆఫీసర్ సతీష్ కి ఘన సన్మానం



**మణుగూరు, మార్చి 31(మనం న్యూస్):** ఎస్ ఎం ఎస్ ప్లాంట్ డి వై జి ఎం ప్రాజెక్టు అధికారి బీ ఎన్ వీ సతీష్ కుమార్ ఉద్యోగ పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం ప్లాంట్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనేజర్, ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి భాస్కర్ రావు మాట్లాడుతూ ఏ అధికారికి అయినా పదవీ విరమణ సహజమని రానున్న రోజుల్లో కాలాన్ని ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ సమయంలో ప్రతి రోజూ విధులకు వచ్చి వెళ్ళే సమయాలు, పని ఒత్తిడి ఉంటాయని పదవి విరమణ అనంతరం పరిస్థితుల్లో మార్పులు వస్తాయని ఇకపై వాటిని జీవితంలో అలవాటు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్ దంపతులను ప్లాంట్ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ సాంబశివరాజు, ఆఫీస్ సూపరింటెండెంట్ యు నర్సింగరావు, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, సూపర్వైజర్ హరీష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటి పై ఆరోపణలు సరికావు

**– పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఉపసంహరించు కోవాలి**




**మణుగూరు, మార్చి 31(మనం న్యూస్):** మణుగూరు మండల పరిధిలో మంగళవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ ప్రజాసేవకె అంకితమై ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై కేటీఆర్, హరీష్ రావులు చేసిన ఆరోపణలు సరికాదని పేర్కొన్నారు ప్రజాప్రతినిది ని రాజకీయపరంగా ఎదురుకోవాలని తప్ప కుటుంబ సభ్యులను ప్రజాక్షేత్రంలో తీసుకువచ్చి పైషచిక ఆనందం ప్రజల మెప్పు పొందలనే ఆలోచన నీచమైందని అన్నారు ప్రజలు గెలిపించింది ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తప్ప చట్టసభల్లో వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేయడం సరికాదు చిత్తశుద్ధి ఉంటే ప్రజా సమస్యలపై చట్టసభలో చర్చించాలి తప్ప సిగ్గుమాలిన విమర్శలు చేయడం సిగ్గుచేటు పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఉపసంహరించు కోవాలి మాజీ మంత్రి సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాడి కౌశిక్ రెడ్డి తన స్థాయికి మించి బి ఆర్ ఎస్ నాయకుల మెప్పుకోసం వారిని ప్రసన్నం చేసుకునేందుకు తన తండ్రి వయసులో వున్నా దళిత నాయకుడు పై వ్యాఖ్యలు చేయడం, సైగలు చేయడం సరైనకాదని పద్ధతి కాదు మార్చుకోకపోతే తీవ్ర పరిణమం ఎదురు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఈకార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి శివ సైదులు, సమీతి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, 5వార్డు సభ్యులు కొలపిన్ని మానస మండల నాయకులు తూపూడి శ్రీను, షేక్ అబ్దుల్లా చప్పిడి సుబ్రహ్మణ్యం, బొజ్జ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు

**– ఎంపీడీవో వెంకటేశ్వరరావు**



**మణుగూరు(పినపాక), మార్చి 31(మనం న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని పినపాక ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, గ్రామసభల నిర్వహణపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామసభలను సమయానికి నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నమోదు చేసి, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాభివృద్ధి పనులపై సమగ్ర చర్చ జరిపి, ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. గ్రామస్థులందరూ గ్రామసభలకు హాజరై తమ సమస్యలను వెల్లడించాలని ఎంపీడీవో కోరారు.

## యువతకు చైతన్యం కలిగిస్తున్న పోలీసులు




**అశ్వాపురం, మార్చి 31 ( మనం న్యూస్ ):** మండల పరిధిలోని గొల్లగూడెం ప్రాంతంలో మంగళవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా అశ్వాపురం పోలీసులు యువతకు విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు రోడ్డు భద్రతతో పాటు మత్తు పదార్థాల ప్రమాదాలపై యువతను చైతన్యపరిచారు. యువత మేలుకో– భవిష్యత్తు నిర్మించుకో అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గంజాయి మత్తుకు అలవాటు పడితే ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తు అన్నీ దెబ్బతింటాయని హెచ్చరించారు. యువత మంచి మార్గంలో నడిచి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. రోడ్డు భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీసులు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ వాడకం ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ చర్య అని తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.వాహన తనిఖీల సమయంలో యువతతో నేరుగా మాట్లాడిన పోలీసులు, వారి సందేహాలను నివృత్తి చేస్తూ అవగాహన కల్పించారు. సమాజంలో మంచి మార్పు రావాలంటే యువతే ముందుకు రావాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## మండల మారుమూల గ్రామాలలో పర్యటించిన ఎంపీడీఓ



**అశ్వాపురం, మార్చి 31 ( మనం న్యూస్ ):** మండలంలోని మారుమూల వెంకటాపురం గ్రామపంచాయతీలో మంగళవారం ఎంపీడీఓ జి. ముత్యాలరావు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తూ, స్థానిక సమస్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పర్యటనలో భాగంగా ముందుగా మామిళ్ళవాయి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, బోధనా విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, పిల్లల పోషకాహారం, శుభ్రత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.గ్రామ పరిధిలోని గొత్తికోయ ఆవాస ప్రాంతాలను సందర్శించిన ఎంపీడీవో, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన కుటుంబాలకు అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడకం మూలమ్మ, పంచాయతీ కార్యదర్శి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ అడ్మిన్ బ్లాక్ ముందు ఐఎన్టీయూసీ భారీ నిరసన

**14వ వేతన ఒప్పందంలో రూ. 22 వేల ప్యాకేజీ సాధించడమే లక్ష్యం**
**పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తప్పదు: గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి**




**బూర్గంపహాడ్, మార్చి 31(మనం న్యూస్):** సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో కార్మికుల హక్కుల సాధనకై ఐఎన్టీయూసీ మరియు మిత్రపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. 13వ వేతన ఒప్పంద కాలం ముగుస్తున్న తరుణంలో, రాబోయే 14వ వేతన ఒప్పందం కార్మికులకు ఆమోదయోగ్యంగా ఉండాలని డిమాండ్ చేస్తూ కార్మికులు అడ్మిన్ బ్లాక్ ముందు ధర్నా నిర్వహించారు. 14వ వేతన ఒప్పందంలో రూ. 22,000 ప్యాకేజీని అమలు చేయాలి. వేతనంతో కూడిన 100% మెడికల్ సౌకర్యం కల్పించాలని, 12వ ఒప్పందంలో పేర్కొన్న విధంగా బదిలీ కార్మికులకు సీనియారిటీ ప్రకారం పర్మినెంట్ చేయాలని, పదవీ విరమణ పొందే కార్మికులకు రూ. 12 లక్షల బెనిఫిట్ సాధించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం అసమర్థత వల్లే 13వ వేతన ఒప్పందంలోని సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని విమర్శించారు. 14వ వేతన ఒప్పందం చర్చలు ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా పురోగతి లేకపోవడంపై మండిపడ్డారు. ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పుకునే వారు కార్మికులకు జరిగిన అన్యాయానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మెడికల్ విషయంలో గానీ, వేతన ఒప్పందంలో గానీ కార్మికులకు నష్టం జరిగితే వచ్చే పరిణామాలకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కొత్త క్వార్టర్ల నిర్మాణం, కాంట్రాక్ట్ కార్మికులకు స్కిల్ మాట్రిక్స్ వంటి దాదాపు 30 అంశాలపై నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు, కార్యవర్గ సభ్యులు మరియు భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొని యాజమాన్యానికి, గుర్తింపు సంఘానికి వ్యతిరేకంగా భారీ నినాదాలు చేశారు.

# కార్మిక సమస్యలపై ఐటీసీ యాజమాన్యానికి పట్టింపులేదు

**బూర్గంపహాడ్, మార్చి 31(మనం న్యూస్):** ఐటీసీ కర్మాగారంలో శ్రమను నమ్ముకుని పనిచేస్తున్న కార్మికుల సమస్యలంటే ఐటీసీ యాజమాన్యానికి పట్టింపులేదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కో-కన్వీనర్లు సానికొమ్ము రామచంద్రారెడ్డి, బెల్లం నాగయ్య, ఎస్కో.యాకూబ్పాషాలు మండిపడ్డారు. ఐటీసీ ఎదుట గత 6 రోజులుగా కార్మిక హక్కులను కాపాడాలని, సమస్యలు పరిష్కరించాలని నిరసనలు చేస్తున్నా కనీసం ఐటీసీ యాజమాన్యం కార్మికుల ఇబ్బందులను గుర్తించడంలేదని మండిపడ్డారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనను ఎంతవరకైనా తీసుకుపోతామని హెచ్చరించారు. 6వ రోజు దీక్షలో కాంట్రాక్టు కార్మికులు దారా రాము, ఈతకోటి జాన్సన్, చామకూరి నవీన్ లు కూర్చున్నారు.




దీక్షా శిబిరాన్ని సందర్శించిన వార్డుమెంబర్ కొమరం సావిత్రి సంఘీభావం తెలిపి కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ రిలేదీక్షా శిబిరంలో జేఏసీ సభ్యులు సింగారపు సతీష్, కందాల వెంకటరెడ్డిలతో పాటు కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**చర్ల, మార్చి 31 (మనం న్యూస్) :** ఆర్ డబ్ల్యూఎస్ ఫీడర్ లైనుకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించటంతో పాటు లైన్ మెయింటెనెన్స్ పనుల కారణంగా నేటి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు లక్ష్మీ కాలనీ, నాయకులు కాలనీ, ఏకలవ్య స్కూల్, కస్తూరిబా స్కూలు, దేవానగరం, దోసిల్లపల్లి , తాలిపేరు ప్రాజెక్టు ఏరియాలకు విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.



# అంజుబాక ప్రీమియర్ లీగ్ విజేతగా హాస్పిటల్ 11 టీమ్

**– విజేతకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**దుమ్ముగూడెం, మార్చి 31 (మనం న్యూస్):** అంజిపాక గ్రామంలో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న అంజుపాక ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా ములకపాడు ఆస్పటల్ 11 టీం నిలిచింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ లో సీతానగరం టీం పై ములకపాడు ఆస్పటల్ 11 టీం క్రీడాకారులు చక్కటి క్రీడాన్ అయిపోతుందని ప్రదర్శించి విజేతగా నిలిచారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని విజేతలకు సీల్డ్ నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువత చదువుతో పాటు తాము ఎంచుకున్న క్రీడా రంగంలో రాణించాలని అన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్న క్రీడాకారులందరూ తమ బాల్యంలో గ్రామాలలో ఇలా చిన్న చిన్న టోర్నమెంట్లు వేదికలలో ఆడిన వారేనని కృషి పట్టుదలతో క్రీడలలో పాల్గొంటూ క్రీడా నైపులి నైపుణ్యాలను మెలకువలను నేర్చుకుంటూ ఉన్నత స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని క్రీడాకారులను కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సై రాజశేఖర్, స్థానిక సర్పంచ్ శాంతమ్మ, ఉబ్బ వేణు, కల్లూరు ఆదినారాయణ, వెంకట్ రెడ్డి, ఉబ్బ సుస్మిత, తోట రమేష్, తెల్లం హరికృష్ణ, సెక్రెటరీ శైలజ, నిర్వాహకులు చంటి సందీప్ దుర్గారావు శివ వేణుగోపాల్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు



# మనం పినపాక

పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి - గుండాల- బూర్గంపాడు

## నిజమైన ఓట్లను గుర్తించేందుకే సర్ కార్యక్రమం: తహశీల్దార్ కాంతయ్య



**కరకగూడెం, మార్చి 31(మనం న్యూస్):** నిజమైన ఓటర్లను గుర్తించి ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకే సర్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తహశీల్దార్ కాంతయ్య తెలిపారు. మంగళవారం బిఎల్వోలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దడం, డూప్లికేట్ ఓట్లను తొలగించడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ముఖ్య లక్ష్యమని చెప్పారు.ప్రజలు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైతే సవరణలు చేయించుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు, సెక్రటరీలు , అంగన్వాడీలు పాల్గొన్నారు

## ఏప్రిల్ 2న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు: ఎంపీడీవో దేవ వర కుమార్



**కరకగూడెం, మార్చి 31(మనం న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలని పినపాక ఎంపీడీవో దేవ వర కుమార్ తెలిపారు .మంగళవారం కరకగూడెం ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, గ్రామసభల నిర్వహణపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామసభలను సమయానికి నిర్వహిస్తూ ప్రజల సమస్యలను నమోదు చేసి, వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాభివృద్ధి పనులపై సమగ్ర చర్చ జరిపి, ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించారు. గ్రామస్థులందరూ గ్రామసభలకు హాజరై తమ సమస్యలను వెల్లడించాలని ఎంపీడీవో కోరారు.

## నేడు మోరంపల్లి బంజర్ సంత వేలం పాట

**– గందరగోళం నడుమ వాయిదా పడిన వేలం.. రేపు ఏం జరుగుతుందో?**
**– రూ. 35 లక్షల మద్దతు ధర కోసం అధికారుల పట్టు**




**బూర్గంపహాడ్, మార్చి 31(మనం న్యూస్):** మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామ పంచాయతీలో సోమవారం నిలిచిపోయిన వారాంతపు మరియు పశువుల సంత బహిరంగ వేలం పాటను తిరిగి ఏప్రిల్ 1వ తేదీ బుధవారం ఉదయం 11:00 గంటలకు నిర్వహించనున్నారు. సోమవారం వేలంలో అధికారులకు, పాటదారులకు మధ్య సయోధ్య కుదరకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎంపీడీవో జమలారెడ్డి ప్రభుత్వం నిర్ణయించిన రూ. 35 లక్షల మద్దతు ధరను ప్రకటించారు. అయితే, గతంలో అధిక వసూళ్లకు పాల్పడ్డారని కొందరు వ్యాపారులు అభ్యంతరం తెలపడం, గరిష్ట పాట రూ. 33.81 లక్షల వద్ద ఆగిపోవడంతో అధికారులు వేలం ప్రక్రియను అర్ధాంతరంగా నిలిపివేసి వాయిదా వేశారు.సర్పంచ్ బొర్రా సుభద్ర, ఎంపీడీవో మరియు గ్రామ పంచాయతీ పాలకమండలి సమక్షంలో ఈ వేలం ప్రక్రియ కొనసాగనుంది. అర్హత కలిగిన పాటదారులు నిర్ణీత డిపాజిట్ సొమ్ముతో హాజరుకావాలని పంచాయతీ కార్యదర్శి కోరారు.

# పినపాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినతి



**మణుగూరు, మార్చి 31(మనం న్యూస్):** పినపాక నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కీలక ముందడుగు వేశారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. రవాణా కనెక్టివిటీ, మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకాగూడెం, గుండాల, అల్లపల్లి, బూర్గంపాడు మండలాల్లోని మారుమూల ఏజెన్సీ గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణం, హై లెవల్ బ్రిడ్జిల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ భవనాలు, సుమారు 173 అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న నేపథ్యంలో, వాటికి శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలు కేటాయించి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఖాళీల భర్తీ వేతనాలు, అంగన్వాడీ టీచర్ల ఖాళీలను తక్షణమే భర్తీ చేయడంతో పాటు వారి వేతనాలను పెంచి, సమస్యలను పరిష్కరించాలని మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమర్పించిన వినతిపై మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిలు, అంగన్వాడీ భవనాలు టీచర్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చికిత్స పొందుతున్న మహిళలకు బిఎల్ఎఫ్ ఆర్థిక సహాయం



**దుమ్ముగూడెం మార్చి 31 (మనం న్యూస్ ):** ఆపదలో ఉన్నారని తమ దృష్టికి వస్తే చాలు ఆపదలో ఉన్నవారు స్థానికులు కాకపోయినా సుదూర ప్రాంతాల వారైనా సహాయం అందించ డానికి మేమున్నాం అంటూ ముందుకు వస్తుంది మానవత్వాన్ని చాటుతుంది బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్. తెలంగాణ రాష్ట్రం, నల్లగొండ జిల్లా, శాంతి నగర్ గ్రామంలోని అతి నిరుపేద కుటుంబానికి చెందిన అంబటి శేఖర్, సంధ్య దంపతుల కూతురు అంబటి శ్వేత (20) యువతి ఇంట్లో ఘర్షణల కారణంగా యాసిడ్ తాగడంతో కడుపు లోపల ప్రేగులు మాడిపోయాయి. శస్త్ర చికిత్సకు 8 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది అని సంబంధిత వైద్యులు తేల్చారు. సాయం కోసం బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులను చరవాణి ద్వారా శ్వేతా కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న గౌరవ సభ్యులందరు. ఖర్చుల నిమిత్తం ఫోన్ పే ద్వారా 2000 రూపాయలను సహాయంగా అందించారు. బిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామల రవివర్మ మాట్లాడుతూ అనుకోకుండా ఆరోగ్యం చెడి బ్రతకాలని పోరాడే వారికి మానవత్వంతో చేయగలిగినంత సహాయం అందించాలని కోరారు.

# పర్ణశాలలో సీతారాములకు ఉంజల్ సేవ



**దుమ్ముగూడెం మార్చి 31 (మనం న్యూస్):** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన పర్ణశాల సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో సీతారాములకు ఉంజల్ సేవ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్స వాలలో భాగంగా ఏడవ రోజు ఆలయ అర్చకులు స్వామివారికి చతష్ట అర్చన, స్వామివారికి హోమం, బలిహరణ కార్యక్రమం నిర్వహించి పర్ణశాల పురవీధులలో స్వామివారికి తిరువీధి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ఇన్చార్జి వాసు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.




# నిరంతర అధ్యయనం, ఆచరణతో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

## – జార్జిరెడ్డి పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.నాగేశ్వరరావు

**ఖమ్మం, మార్చి 31(మనం న్యూస్):** అధ్యయనం, ఆచరణతోనే విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలు చేరుకుంటారని జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు అన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థుల సమస్యలు–సవాళ్లు అంశం పై అవగాహన సెమినార్ ను జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విస్తృత స్థాయిలో అవగాహన సెమినార్ నిర్వహించారు. ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్ అధ్యక్షత వహించిన ఈ సెమినార్‌లో నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను విశ్లేషించారు. విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడి, నిరుద్యోగ భయం, ప్రైవేటీకరణ వల్ల పెరుగుతున్న విద్యా ఖర్చులు, నైపుణ్యాల లోపం వంటి అంశాలను ప్రస్తావిస్తూ, విద్యార్థులు సమగ్ర అవగాహనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే, సోషల్ మీడియా ప్రభావంపై ప్రత్యేకంగా మాట్లాడుతూ, సోషల్ మీడియాను కేవలం వినోదానికి పరిమితం కాకుండా విద్యా, సామాజిక చైతన్యానికి ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా విద్యార్థుల ఆధీనంలో ఉండాలని, విద్యార్థులు, యువత సోషల్ మీడియా ఆధీనం లోకి వెళ్లకూడదని, అది వారి సమయం, ఆలోచనలను నియంత్రించే స్థితికి వెళ్లకుండా జాగ్రత్తపడాలని హెచ్చరించారు. సమాజంలో ఎదురవుతున్న నిరుద్యోగం, ప్రైవేటీకరణ, అసమానతల విద్యా వంటి విధానాలను సంఘటితంగా ఎదుర్కోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ భానోత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలబడాలంటే కేవలం పాఠ్యాంశాల జ్ఞానం మాత్రమే కాకుండా సామాజిక అవగాహన, వ్యక్తిత్వ వికాసం కూడా అవసరమని తెలిపారు. డిగ్రీ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు రాంబాబు, ప్రముఖ న్యాయవాది శిరీష మాట్లాడారు. ఈ సెమినార్లో జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు రాము, గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల , జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ కాలేజ్ కమిటీ నాయకులు, నర్మద, మాన్విత ప్రణవ్, సౌజన్య, సింధు స్వాతి, అలేఖ్య, సంధ్య.తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. విద్యార్థులకు తప్పనిసరిగా నాణ్యమైన, తాజా కూరగాయలతో ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులు చేతులు శుభ్రపరచుకునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడంపై వివరణ కోరారు. పాఠశాలలో గ్యాస్ సదుపాయం, సిలిండర్ల లభ్యత, వంట సిబ్బంది సంఖ్య, నెలవారీ వ్యయాలపై వివరాలు తెలుసుకున్నారు. పనిచేయకుండా ఉన్న ఆర్.ఓ ప్లాంప్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్కువ వ్యయంతో మరమ్మతులు చేయవచ్చని ఉన్నప్పటికీ బయట నుంచి నీటి సరఫరా కొనసాగించడం ఎందుకని ప్రశ్నించారు. అనవసర ఖర్చులను తగ్గించి నిర్వహణ నిధులను విద్యార్థుల సౌకర్యాల కోసం వినియోగించాలని సూచిస్తూ, ఒక వారం రోజుల్లో ఆర్.ఓ ప్లాంట్ను మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో సరుకుల సరఫరా విధానం, ఏఎన్ఎం అందుబాటు, రాత్రి డ్యూటీ సిబ్బంది వివరాలు, డ్యూటీ షెడ్యూల్, విద్యార్థుల టైమ్ టేబుల్ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాఠశాలలో 166 మంది విద్యార్థులు, జూనియర్ కళాశాలలో 92 మంది విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి ఏడవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. పాఠశాలలో మొత్తం 450 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు సుభద్ర తెలిపారు. భోజనశాల, కిచెన్ షెడ్ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను పరీక్షించారు. స్టోర్ రూమ్లో నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించిన సమయంలో దుర్వాసన రావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిన కూరగాయలను వెంటనే తొలగించాలని ఆదేశిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వంటకు నాణ్యమైన, తాజా కూరగాయలనే వినియోగించాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్లో నిల్వ ఉన్న బియ్యం తదితర సరుకులను పరిశీలించి వాటి నాణ్యతపై విచారణ చేశారు. ఆర్.ఓ ప్లాంట్ను పరిశీలించి తాగునీటి సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు యూనిఫార్మ్‌లు, నైట్ డ్రెస్సులు, స్పోర్ట్స్ డ్రెస్సులు సమయానికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, అవి వినియోగంలో లేకపోతే ఎందుకు ఉంచారో ప్రశ్నించారు. కేవలం అలంకారంగా ఉంచడానికేనా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేదా అవసరం లేకపోతే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం తప్పనిసరిగా అందించాలి. పాఠశాలల్లో శుభ్రమైన త్రాగునీరు, పరిశుభ్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదు. పనిచేయని ఆర్.ఓ ప్లాంట్లు, బయోమెట్రిక్ యంత్రాలను అలాగే ఉంచడం సరైంది కాదు. ఇవి అలంకారానికి కాదు వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి లేదా తొలగించాలి. అనవసర ఖర్చులను తగ్గించి విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధికి నిధులు వినియోగించాలి. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని స్పష్టం చేశారు. ఈ తనికఖీలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను ప్రతిబింబిచేంలా....

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, ఎమ్మెల్యే ల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలని అన్నారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు. గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు. గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ,వార్డు సభలలో ప్రజలకు వివరించా లని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. పట్టణాలలో జరిగే సభలకు స్థానిక ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, డివిజనల్ పంచాయతీ అధికారిణి విజయలక్ష్మి, పాల్గొన్నారు.